ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
తిరుపతి
జిల్లా వార్తలు
బుధవారం 12 నవంబరు 2025

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

పారిశ్రామిక జోష్

సీఎం చంద్రబాబుచే వర్చువల్‌గా శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు

రెండు ఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధికి.. ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి.. దమ్ము బయో ఫ్యూయెల్స్ ప్లాంట్.. ఈ మూడింటికి మంగళవారం సీఎం చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. తిరుచానూరు వద్ద ఫైవ్ స్టార్ హోటల్‌ను, పాలచ్చూరులో ఫార్మా కంపెనీకి ప్రారంభోత్సవం చేశారు. ఇలా గూడూరు, పెళ్లకూరు, వరదయ్యపాళెం, తిరుపతి రూరల్ మండలాల్లో శంకుస్థాపనలు, ప్రాంభోత్సవాలతో పారిశ్రామిక జోష్ కనిపించింది. ప్రత్యక్షంగా పెళ్లకూరులో మంత్రి నిమ్మల రామానాయుడు, మిగతా చోట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని శిలాఫలకాలను ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వంతో పెట్టుబడులు రావడంతో వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.



◆ శంకుస్థాపనలు

● కొమ్మనేటూరు ఎంఎస్ఎంఈ పార్కు



ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, ఆర్డీవో భానుప్రకాశ్‌రెడ్డి

ఎక్కడ: గూడూరు మండలం కొమ్మనేటూరు సమీపం
విస్తీర్ణం: 43.10 ఎకరాలు, **ప్లాట్లు:** 129
మొదటి దశ: 20 ఎకరాలు.. రూ.9.65 కోట్లతో పనులు
శంకుస్థాపన చేసింది: వర్చువల్ విధానంలో సీఎం చంద్ర బాబు

ప్రత్యక్షంగా పాల్గొంది: ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, ఆర్డీవో భానుప్రకాశ్‌రెడ్డి, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు రాజు, మట్టం శ్రావణి, అల్లూరు కరుణాకర్‌రెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీమ్, పెంచలయ్య, సురేంద్ర, బత్తిన ప్రణీత్, తహసీల్దారు ప్రసాద్ తదితరులు

ఏం చెప్పారు: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివి. నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం, స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ పార్కులను అభివృద్ధి పరుస్తున్నారని ఎమ్మెల్యే, ఆర్డీవో.

- గూడూరు, ఆంధ్రజ్యోతి

● ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (ఎఫ్ఎఫ్‌సీ)



శిలాఫలకం ఆవిష్కరణ

ఎక్కడ: వరదయ్యపాళెం మండలం చిన్నపాండూరు
అంచనా వ్యయం: రూ.16.78 కోట్లు
ప్రత్యక్షంగా పాల్గొంది: భూమిపూజలో ఎమ్మెల్యే ఆదిమూలం, సర్పంచి శ్యామల, ఎంపీటీసీ సభ్యురాలు భువనేశ్వరి, పరిశ్రమల జెడ్ఎం చంద్రశేఖర్, తహసీల్దారు సుధీర్, ఎంపీడీవో విజయలక్ష్మి, శ్రీసిటీ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ శ్రీనివాసులు, ఎస్‌ఐ అరుణ్‌కుమార్‌రెడ్డి, టీడీపీ నేతలు బండారి, జయశంకర్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక నేత కోటేశ్వరరావు, అపోలో పరిశ్రమ ప్లాంట్ ఎస్‌వో సాయిబాబు.

ఏం చెప్పారు: చంద్రబాబు సీఎం అయ్యాక పెట్టుబడులు ఊపందుకున్నాయి. దీంతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా రాష్ట్రంలో శాశ్వత అభివృద్ధికి కృషి జరుగుతోందన్నారు ఎమ్మెల్యే.

- వరదయ్యపాళెం, ఆంధ్రజ్యోతి

● శిరసనంబేడు ఎంఎస్ఎంఈ

ఎక్కడ: పెళ్లకూరు మండలం శిరసనంబేడు గ్రామం
విస్తీర్ణం: 58.33 ఎకరాల సేకరణ. మొదటి విడతలో 22.42 ఎకరాల్లో అభివృద్ధి.
పెట్టుబడి: రూ.5.5 కోట్లు.
ఉపాధి: ప్రత్యక్షంగా, పరోక్షంగా 5 వేల మందికి.
లక్ష్యం: ఎంఎస్ఎంఈ పార్కు అభివృద్ధితో సూక్ష్మ, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం కల్పించడం.

● దమ్ము బయో ఫ్యూయెల్స్ ప్లాంట్

ఎక్కడ: పెళ్లకూరు మండలం పాలచ్చూరు-శిరసనంబేడు పారిశ్రామికవాడ
పెట్టుబడి: రూ.300 కోట్లతో శంకుస్థాపన
ఉత్పత్తి: ఇథనాల్ తయారీ
ఉపాధి: 500 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా
ప్రయోజనం: గ్రామీణాభివృద్ధి, పరిశుభ్రమైన శక్తి ఉత్పత్తి దిశగా ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది, భారతదేశ జీవ ఇంధన మిషన్‌కు ఇది కీలకం కానుంది. పర్యావరణ పరిరక్షణ, ఇంధన స్వావలంబన దిశగా ముందడుగు.

- పెళ్లకూరు, ఆంధ్రజ్యోతి

◆ ప్రారంభోత్సవాలు

● కోర్ట్‌యార్డ్ బైమారియట్ హోటల్

ఎక్కడ: తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు వద్ద, **పెట్టుబడి:** రూ.220 కోట్లు
సామర్థ్యం: 130 గదులతో 5 స్టార్ హోటల్, **ఉపాధి:** ప్రత్యక్షంగా, పరోక్షంగా 300మందికి
ఉద్దేశ్యం: తిరుపతికి వచ్చే యాత్రికులకు ప్రపంచస్థాయి ఆతిథ్య సేవలు అందించనున్న ఈ ప్రాజెక్ట్ పర్యాటకాభివృద్ధికి కృషి, **వర్చువల్ ప్రారంభం:** సీఎం చంద్రబాబుచే
ప్రత్యక్షంగా పాల్గొంది: కమిషనర్ ఎన్.మౌర్య, ఏపీ జీటీసీ చైర్‌పర్సన్ ఎం.సుగుణమ్మ, ఏపీ హ్యాండిక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, తుడా చైర్మన్ సి.దివాకర్‌రెడ్డి, ఏపీటీఏ ప్రాంతీయ సంచాలకుడు ఆర్.రమణప్రసాద్, ఏపీటీడీసీ ఈడీ ఎం.జనార్దన్‌రెడ్డి, ఆర్డీవో రామ్మోహన్, టీడీపీనాయకులు ఈశ్వర్ రెడ్డి, అమిలినేని మధుసూదన్‌నాయుడు, దొండపాటి మునిశంకర్‌నాయుడు, ఆర్‌సీ మునికృష్ణ, చెరుకూరి మధుశేఖర్, కత్తి సుధాకర్, సాయిరాయల్, హరిరామరెడ్డి, ఖలీమ్



- తిరుపతిరూరల్, ఆంధ్రజ్యోతి

● 3ఎక్స్‌పర్ ఇన్నోవెంచర్ ఫార్మా లిమిటెడ్

ఎక్కడ: పెళ్లకూరు మండలం పాలచ్చూరు, **పెట్టుబడి:** రూ.137 కోట్లు, **ఉపాధి:** 250 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా
ప్రారంభం: సీఎం చంద్రబాబుచే వర్చువల్‌గా, **ప్రత్యక్షంగా పాల్గొంది:** మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, కలెక్టర్ వెంకటేశ్వర్, సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, నాయకులు,
ప్రయోజనం: నాణ్యమైన ఔషధ ఆవిష్కరణ, తయారీ, ఉత్పత్తి అభివృద్ధి సేవలు అందిస్తుంది. రవాణా, హోటళ్లు, లాజిస్టిక్స్ వంటి రంగాలలో పరోక్షంగా మరెందరికో ఉపాధి అవకాశాలు కలుగుతాయి. ప్రాంతీయ పారిశ్రామిక వృద్ధికి, ఆర్థికాభివృద్ధికి దోహదం చేయనుంది.

- పెళ్లకూరు, ఆంధ్రజ్యోతి



3ఎక్స్‌పెర్ ఇన్నోవెంచర్ పరిశ్రమను ప్రారంభిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు



ఇంటికో పారిశ్రామికవేత్త

● ఇదీ సీఎం చంద్రబాబు లక్ష్యం ● మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రతి ఇంట ఒక ఐటీ నిపుణుడు.
- ఇదీ గతంలో సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు ఆలోచనా విధానం. ఈ కార్యక్రమం ఎంత సత్ఫలితాన్నిచ్చిందో చూశాం.

మరిప్పుడు..
ప్రతి ఇంటిలో పారిశ్రామిక వేత్త ఉండాలి.



పారిశ్రామిక వేత్తలతో మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రస్తుతం చంద్రబాబు పెట్టుకున్న లక్ష్యం ఇది. దీని కార్యరూపం దాల్చేలా సీఎం, మంత్రి నారా లోకేశ్ పనిచేస్తున్నారన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు. పెళ్లకూరు మండలం పాలచ్చూరులో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దీనివల్ల రాబోయే కాలంలో పేదరికమనేది కనిపించకుండా పోతుందన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తిరుపతిని మెగా సిటీతో పాటు ఆటోమొబైల్ కారిడార్లు, ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వైసీపీ పాలనలో యువత గంజాయి, డ్రగ్స్ బాట పడితే నేడు ఉద్యోగ, ఉపాధి కల్పించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామిక వేత్తల కూడా సీబీఎన్ అంటే ఒక బ్రాండ్‌లా భావించి సీఎం మీద ఉన్న అపారమైన నమ్మకంతో రాష్ట్రానికి పరిశ్రమలు తరలివస్తున్నాయన్నారు. దొరవారి సత్రం మండలంలోని తీర ప్రాంతాలలో చెక్‌డ్యాం, తడ మండలంలో గ్రాయిన్, పెళ్లకూరు మండలంలో చెంబేడు చెరువును మినీ రిజర్వాయర్‌గా మార్చేందుకు నిధులు మంజూరు చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడును ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కోరారు. ఈ సందర్భంగా కొందరు పారిశ్రామిక వేత్తలు మంత్రిని కలిశారు.

- పెళ్లకూరు, ఆంధ్రజ్యోతి

పోక్సో కేసులో టీచరు అరెస్టు



పోలీసుల అదుపులో ఉపాధ్యాయుడు

తిరుపతి (నేరవిభాగం), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు వక్రబుద్ధితో బాలికను వంచించాడు. మూడేళ్లుగా మాయ మాటలు చెప్పి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ అమానవీయ ఘటన తిరుపతిలో వెలుగులోకి వచ్చింది. ఈస్ట్ సీఐ శ్రీనివాసులు తెలిపిన ప్రకారం.. తిరుపతి వైకుంఠపురానికి చెందిన చెన్నంపల్లి జలపతిరెడ్డి (వీవీ) నగరంలోని ఓ ప్రైవేటు స్కూల్లో సామాజిక శాస్త్ర ఉపాధ్యాయుడు. ఓ బాలికను వంచించాడు. బాలిక ఇంట్లో ఎవరూ లేనప్పుడు ఆ ఉపాధ్యాయుడు తరచూ అఘాయిత్యానికి పాల్పడేవాడు. ప్రస్తుతం ఆ బాలిక ఇంటర్ చదువుతోంది. ఆ బాలికలో మార్పును గమనించిన తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. నిందితుడు జలపతి రెడ్డిపై పోలీసులు పోక్సో, అత్యాచారం కింద కేసు నమోదు చేశారు. మంగళవారం సాయంత్రం అరెస్టు చేసి నగరంలోని రోడ్లపై నడిపించుకుంటూ కోర్టుకు తీసుకెళ్లారు. ఈ కేసును డీఎస్పీ భక్తవత్సలం దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పసికందు ఏం చేసింది పాపం

● బిడ్డ చేతిలో ఉండగా తల్లిపై దాడి
● తీవ్రంగా గాయపడి ప్రాణం విడిచిన చిన్నారి



మృతి చెందిన దీక్షితాప్రియ

చంద్రగిరి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మహిళల మధ్య వివాదంలో ఓ పసికందు ప్రాణాలు కోల్పోయింది. పోలీసుల కథనం మేరకు మదనపల్లె సమీపంలో బి.కొత్తకోటకు చెందిన క్రిష్ణానాయక్, ప్రసన్నలకు 8ఏళ్ల క్రితం పెళ్లయింది. వీరు చంద్రగిరిలో మూలస్థాన ఎల్లమ్మ ఆలయం సమీపంలో ఉంటున్నారు. గత ఏడాది జూలై 31న క్రిష్ణానాయక్ మృతి చెందాడు. అప్పటికే ప్రసన్న గర్భవతి. పాప దీక్షితాప్రియకు జన్మనిచ్చింది. ఇటీవల తిరుపతి కొర్లగుంటలో ఉంటున్న మిట్టపాలెంకు చెందిన సుబ్రమణ్యం, ప్రసన్నల మధ్య వివాహేతర బంధం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న సుబ్రమణ్యం భార్య ఉమ, మరో మహిళ దుర్గ మంగళవారం ప్రసన్న ఇంటికి వచ్చారు. గట్టిగా ఆమెతో గొడవ పడ్డారు. ఈక్రమంలో ప్రసన్నపై ఉమ దాడి చేసింది. అదే సమయంలో ఆమె చేతిలో ఉన్న ఏడాది బిడ్డ దీక్షితాప్రియకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు పరీక్షించి చిన్నారి మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు ఆసుపత్రికి చేరుకుని దీక్షితాప్రియ మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారును ఢీకొన్న లారీ

● తల్లీ కొడుకుల దుర్మరణం ● మరొకరికి తీవ్రగాయాలు
● స్వల్పగాయాలతో బయటపడిన చిన్నారి ● మృతులది కర్నూలు



మృతి చెందిన చంద్రభానుసింగ్



తీవ్ర గాయాలతో మృతిచెందిన సరస్వతి బాయి .. గాయపడిన దివ్య

రేణిగుంట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మలుపు వద్ద అదుపు తప్పిన లారీ.. కారును ఢీకొనడంతో తల్లీ కొడుకులు దుర్మరణం చెందారు. కోడలికి తీవ్రగాయాలు కాగా, మనవరాలు స్వల్పగాయాలతో బయటపడ్డారు. మృతులది కర్నూలు. చెన్నై వెళ్తుండగా మంగళవారం తెల్లవారుజామున రేణిగుంట- కడప మార్గంలోని చైతన్యపురం క్రాస్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. రేణిగుంట సీఐ జయచంద్ర తెలిపిన ప్రకారం.. కర్నూలు నగరానికి చెందిన చంద్రభానుసింగ్ చెన్నైలోని మెడికల్ ఏజెన్సీలో బిజినెస్ మేనేజర్. ఆయన భార్య దివ్య చెన్నైలోనే బరోడా బ్యాంక్ రీజినల్ ఆఫీసర్. వారాంతపు సెలవులు కర్నూలులో గడిపారు. సోమవారం సాయంత్రం కర్నూలు నుంచి కారులో తన తల్లి సరస్వతిబాయి, భార్య దివ్య, కుమార్తె త్రిషికతో కలిసి చంద్రభాను సింగ్ చెన్నై బయలుదేరారు. మంగళవారం తెల్లవారుజామున రేణిగుంట మండలం చైతన్యపురం క్రాస్ వద్దకు కారు చేరుకుంది. అదే సమయంలో రేణిగుంట నుంచి కడప వెళ్తున్న లారీ మలుపు వద్ద అదుపుతప్పి కారుని ఢీకొంది. కారు నడుపుతున్న చంద్రభాను సింగ్ (37) తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. పక్కన కూర్చున్న దివ్యకు రెండు కాళ్లు విరగడంతో పాటు తలకు ఓవైపు తీవ్రగాయాలయ్యాయి. వెనక సీటులోని సరస్వతి బాయి తలకు తీవ్రగాయాలయ్యాయి. డ్రైవింగ్ సీటుకు వెనుక కూర్చున్న త్రిషిక స్వల్పగాయాలతో బయటపడింది. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని 108 అంబులెన్స్‌కు సమాచారమిచ్చారు. అనంతరం వాహనంలో క్షతగాత్రులను తరలిస్తుండగా మార్గమధ్యంలో సరస్వతిబాయి మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. దివ్య పరిస్థితి విషమంగా ఉంది. ఎస్‌ఐ నాగరాజు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



స్వల్ప గాయాలతో బయటపడిన త్రిషిక

ఒక క్లిక్‌తో ఫోను హ్యాక్

● రూ.7.5 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

తిరుపతి (నేరవిభాగం), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆ రైతు సెల్‌ఫోనుకు ఒక లింకు వచ్చింది. దానిపై ఆయన క్లిక్ చేశారు. అంతే ఫోను హ్యాక్ అయింది. బ్యాంకు ఖాతాలోని రూ.7.5 లక్షలు సైబర్ నేరగాళ్ల ఖాతాల్లోకి పోయాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు తిరుపతి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. రూరల్ సీఐ చిన్నగోవిందు మంగళవారం తెలిపిన ప్రకారం... అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం ఎగువరెడ్డిపల్లెకు చెందిన రైతు, తన ఇద్దరు పిల్లల చదువు నిమిత్తం తిరుపతి రూరల్ మండలం ఓటేరు పంచాయతీలో పదేళ్లుగా నివసిస్తున్నారు. వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కెనరా బ్యాంకులో ఆయనకు సేవింగ్స్ అకౌంట్ ఉంది. జూలై నెలలో ఆయన ఫోనుకు వాట్సాప్ ద్వారా పీఎంజేపై కిసాన్ యోజన పేరుతో వచ్చిన ఓ లింకును ఆయన క్లిక్ చేశారు. 'మీ వివరాలు నమోదు చేయండి' అంటూ మరో లింకు వచ్చింది. ఏ మాత్రం అనుమానించకుండా దానిని క్లిక్ చేసి తన వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ సమాచారం అందించారు. అంతే, ఆయన ఫోను హ్యాక్ అయింది. ఇటీవల గుండె సంబంధిత చికిత్స కోసం ఇంట్లోని బంగారాన్ని తాకట్టు పెట్టి రూ.10.81 లక్షల రుణం తీసుకున్నారాయన. ఆ మొత్తాన్ని తన బ్యాంక్ అకౌంట్‌లో జమ చేశారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం రూ.7.50 లక్షలు ట్రాన్స్‌ఫర్ అయినట్లు ఆయన సెల్‌ఫోనుకు మెసేజీ వచ్చింది. వెంటనే ఆ రైతు బ్యాంను సంప్రదించారు. సైబర్ హెల్ప్‌లైన్ 1930 నెంబరుకు కాల్ చేశారు. దీంతో రూ.3.09 లక్షలు హోల్డ్ చేయగలిగారు. ఈ ఘటనపై రూరల్ సీఐ టి.చిన్నగోవిందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపించే వాట్సాప్, ఎస్ఎంఎస్, లేదా సోషల్ మీడియా లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయొద్దని, వ్యక్తిగత, బ్యాంక్ వివరాలు ఎవరికీ చెప్పొద్దని సూచించారు.



ధ్వజస్తంభాన్ని శుద్ధి చేస్తున్న జేఈవో వీరబ్రహ్మం తదితరులు

అమ్మవారి ఆలయ శుద్ధి

తిరుచానూరు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): తిరుచానూరులో ఈనెల 17న ప్రారంభం కానున్న పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం (ఆలయ శుద్ధి) నిర్వహించారు. ఉదయం 6 నుంచి 9గంటల వరకు అధికారులు, అర్చకులు, సిబ్బంది ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేశారు. జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు, డిప్యూటీ ఈవో హరీందర్‌నాథ్, ఏఈవో దేవరాజులు, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, చలపతి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. కాగా, ఈనెల 17న ఉదయం ధ్వజారోహణంతో మొదలయ్యే బ్రహ్మోత్సవాలు.. 25న పంచమీ తీర్థం, ధ్వజావరోహణంతో ముగియనున్నాయి. ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 10గంటల వరకు, రాత్రి 7 నుంచి 9గంటల వరకు వాహనసేవలు ఉంటాయి. బ్రహ్మోత్సవాల్లో అన్ని రకాల ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసింది.



10 పరదాలు

బహూకరణ : హైదరాబాద్‌కు చెందిన స్వర్ణకుమార్‌రెడ్డి తన ప్రతినిధుల ద్వారా అమ్మవారి ఆలయానికి మంగళవారం 7 పరదాలు, అదే విధంగా తిరుపతికి చెందిన మణి 3 పరదాలను అందించారు. వీటిని ఆలయ అధికారులకు అందజేశారు.

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
DISTRICT OFFICE : TIRUPATI DISTRICT
స్వల్ప కాల టెండరు ప్రకటన

Lr. No.Paddy/Tarpaulins/2025-26 Dt. : 10-11-2025

ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లాలో గల రైతు సేవ కేంద్రముల ద్వారా రైతులకు పంపిణీ చేయుట కొరకు 700 టార్పలిన్‌లు కొనుగోలుకై www.neml.in website ద్వారా టెండర్లు కోరడమైనది. కొనుగోలు చేయబడిన టార్పలిన్‌లు తిరుపతి జిల్లాలో గల నిర్ణయించబడిన అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్‌లకు సరఫరా చేయవలెను. ఆసక్తి గల టెండరుదారులు www.neml.in వెబ్ సైట్ ను సందర్శించి టెండర్ పత్రాలను ఉచితంగా చూడవచ్చు మరియు డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

టెండర్‌లో పాల్గొనడానికి ఆసక్తి వున్నవారు కస్టమరు సర్వీస్ గ్రూపు ఫోన్ నెం.లు (+91-22) - 48810500 / 9962059599 / 9032429420 లేదా ఇ-మెయిల్ : askus@neml.in ద్వారా సంప్రదించవచ్చు. ఆన్‌లైన్ టెండర్‌లను సమర్పించడానికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మరియు ఫార్మాలిటీలను పూర్తి చేయడానికి చివరి తేది 17-11-2025 సాయంత్రం 5.00 గంటలకు వరకు ఉంటుంది.

సం/- కలెక్టరు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ

చంద్రగిరి

పారిశుధ్య కార్మికులు అప్రమత్తంగా ఉండాలి


పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న సీఐ హరిప్రసాద్

తిరుమల, నవంబరు11(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులు అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలో మంగళవారం వారికి భద్రతాధికారులు వివరించారు. తిరుమలలోని ఏఎన్సీ కాటేజీల వద్ద పారిశుధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ సమస్యలు, నీటి లీకేజిలు, ప్రమాదకరమైన వస్తువులు గుర్తించినపుడు, అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు ఎలా వ్యవరించాలో చెప్పారు.అనుమతి లేని వస్తువులు, అనుమానస్పద వ్యక్తులు తారసపడినపుడు భద్రతాసిబ్బందికి అధికారులకు సమాచారామివ్వాలని సూచించారు. సీఐలు హరిప్రసాద్, శ్రీరాముడు, ఏవీఎస్వో కృష్ణయ్య ఈ సూచనలు చేశారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన


ఉపాధిపనులు పరిశీలిస్తున్న పీడీ శ్రీనివాసప్రసాద్

రామచంద్రాపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): నెత్తకుప్పంలో మంగళవారం ఉపాధిపనులను డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డులు కలిసిన ఉపాధి కూలీలందరికి ఈకేవైసీ చేసుకోవాలని సూచించారు. పనుల్లో కూలీలనుపెంచాలన్నారు. కూలీలకు రూ.307 గిట్టుబాటయ్యేలా పనులు చేయించాలన్నారు మండలంలో 87శాతం పూర్తయిందని నెలాఖరులోగా 90శాతం పూర్తికావాలన్నారు. ఏపీవో సుజాత, జేఈ భాగ్యలక్ష్మి, ఆరోగ్య, గోపి, పురుషోత్తం, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా నాగభైరవ హోమం


ప్రత్యేక అలంకారంలో కాలభైరవస్వామి

రామచంద్రాపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): రాయలచెరువుకట్ట శక్తిపీఠంలో కాలభైరవ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం నాగభైరవ హోమాన్ని హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మరకతశక్తి కాళీ అమ్మ వారితోపాటు కాలభైరవస్వామికి తిరుమంజనం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం 11వేల గారెలతో హోమాన్ని ప్రారంభించగా మధ్యాహ్నంకుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతిస్వామి, శక్తి పీఠాధిశ్వరి రమ్యానంద భారతిస్వామిలు పూర్ణాహుతితోముగించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లకు ఊంజల్‌సేవ జరిగింది. పీఠం కార్యదర్శి శ్రీకాంత్, ప్రసాద్ పాల్గొన్నారు.

చిన్నబాబుకు సన్మానం


చిన్నబాబును సన్మానిస్తున్న రాజశేఖర్‌రెడ్డి


రామచంద్రాపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ఏపీఎంఎస్ఎం ఈడైరెక్టర్‌గా ఎంపికైన చిన్నబాబును డీసీసీ అమాస రాజశేఖర్ రెడ్డి మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకులను సముచిత స్థానం కల్పిస్తోందన్నారు. చిన్నబాబు పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీ అభివృద్ధికి కృషి చేవారన్నారు. టీడీపీ నాయకులు డిల్లీనాథరెడ్డి, మధు, సురేష్,హరినాయుడు, ప్రకాష్ పాల్గొన్నారు.

గంగమ్మ వేడుకలో త్రిశూలం ఊరేగింపు


దిగువవీధిలో త్రిశూలానికి పూజలు చేస్తున్న భక్తులు

చంద్రగిరి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలో గంగమ్మ జాతర పురస్కరించుకుని మంగళవారం త్రిశూలాన్ని ఊరేగించారు. డిసెంబరు 2, 3 తేదిలలో దిగువవీధి, ఆకుతోటవీధి, జమండ్లవీధి, దాసరివీధిలలోని నాలుగు బలులు వద్ద గంగమ్మల జాతర నిర్వహించనున్నారు. ఈక్రమంలో ఉదయం మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో త్రిశూలానికి, దిగువవీధిలోని గంగమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం త్రిశూలాన్ని దిగువవీధి నుంచి ఆకుతోటవీధి, జమండ్లవీధి, దాసరివీధిల మీదుగా ఊరేగింపుగా మిట్టమీద గంగమ్మ ఆలయానికి తీసుకొచ్చారు. సాయంత్రం పొంగళ్ళు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పినపెద్దలు పాకాల సతీష్‌రెడ్డి, విరుపాక్షి శంకర్‌రెడ్డి, మొక్కల రాజారెడ్డి, నామాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

రుణ మంజూరు బాధ్యులపై చర్యలు తీసుకోవాలి


సహకార కేంద్రంలో ఎస్ఐ రాఘవేంద్ర

భాకరాపేట, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): చిన్నగొట్టిగల్లు సహకార సంఘంలో జరిగిన అవకతవకలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సింగిల్ విండో అధ్యక్షుడు ముత్తం ప్రభాకర్ భాకరాపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సొసైటీలో వన్ గ్రామ్ గోల్డ్ తాకట్టు పెట్టి 2022 నుంచి 2025 వరకు రూ.72 లక్షల మేర సంఘం సీఈవో ద్వారా కె.రెడ్డమ్మ, సి.రుతున్‌లకు రుణమిచ్చారన్నారు. ఇందుకు బాధ్యులైన సీఈవో జగదీశ్, అప్రైజర్ రాజా సురేంద్ర, అప్పటి అధ్యక్షుడు సహదేవరెడ్డి, పర్సన్ ఇన్‌చార్జ్‌గా నియమితులైన ఉమాపతిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామన్నారు. ఎస్ఐ రాఘవేంద్ర మంగళవారం రాత్రి సింగిల్ విండో కార్యాలయానికి విచారణకు వచ్చారు. సిబ్బంది లేకపోవడంతో వెళ్లిపోయారు

చిత్తూరు జిల్లాకు 'జన్‌భాగ్‌దారి' అవార్డు



అవార్డు అందుకుంటున్న డ్వామా పీడీ రవికుమార్

సదుం/చిత్తూరు సెంట్రల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): వాటర్ షెడ్ ప్రాజెక్టు అభివృద్ధి పనుల్లో మన జిల్లా.. రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచి 'జన్‌భాగ్‌దారి' అవార్డుకు ఎంపికైంది. మంగళవారం గుంటూరులో నిర్వహించిన వాటర్ షెడ్ నేషనల్ లెవల్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ద్వారా ఈ అవార్డును డ్వామా పీడీ రవికుమార్,ప్రాజెక్టు అధికారి శోభారాణి అందుకున్నారు. ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన (పీఎంకేఎస్‌వై) కార్యక్రమంలో భాగంగా సదుం మండలం చెరుకువారిపల్లె వాటర్‌షెడ్ ప్రాజెక్టు అభివృద్ధిలో భాగంగా 211పనులు చేపట్టి రూ.3.28కోట్లు ఖర్చు చేశారు. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 617 మంది రైతులకు లబ్ధి చేకూరింది. ఈ అవార్డుతో చెరుకువారిపల్లె వాటర్ షెడ్ పథకం అభివృద్ధి పనులు చేపట్టేందుకు మరో రూ.20 లక్షల నిధులు మంజూరయ్యాయనిడ్వామా పీడీ రవి కుమార్ తెలిపారు.

ముమ్మరంగా డాగ్ స్క్వాడ్ తనిఖీలు


రేణిగుంట రైల్వే స్టేషన్లో తనిఖీ చేస్తున్న డాగ్ స్క్వాడ్

రేణిగుంట/ శ్రీకాళహస్తి, నవంబర్ 11 (ఆంధ్రజ్యోతి): రేణిగుంట రైల్వే స్టేషన్లో డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించాయి. ఢిల్లీ ఎర్రకోట వద్ద బాంబు పేలిన ఘటనతో అప్రమత్తమైన డాగ్ స్క్వాడ్ రైల్వే స్టేషన్ ఆవరణలోని పార్సిల్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహిం చారు. అలాగే రైల్వేస్టేషన్ లోపల బ్యాగులను తనిఖీ చేశారు. సీఐ జయచంద్ర, జీఆర్పీ, ఆర్పీఎఫ్ ఎస్ఐలు రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో అధికారులు డాగ్‌స్క్వాడ్ బృందంతో తనిఖీలు చేపట్టారు.

రెండు లారీల ఢీ
కుక్కలదొడ్డి వద్ద స్తంభించిన ట్రాఫిక్



రేణిగుంట నవంబర్ 11 (ఆంధ్రజ్యోతి): రేణిగుంట, కడప మార్గంలోని కుక్కలదొడ్డి సమీపంలో మంగళవారం ఉదయం రెండు లారీలు ఢీకొనడంతో రాకపోకలు స్తంభించాయి. కుక్కలదొడ్డి మలుపు వద్ద సరుకుతో వెళ్తున్న రెండు టిప్పర్ లారీలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ పరిస్థితి తలెత్తింది. తెల్లవారుజామున ప్రమాదం జరగడంతో పెద్దగా వాహనాల రాకపోకలు లేకపోయినా ఉదయం 8 గంటలకు సుమారు 5 కిలోమీటర్ల ఇరువైపులా వాహనాలు స్తంభించాయి. దీంతో పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని ఓ టిప్పర్‌లోని సరుకును పక్కకు దింపి అనంతరం వాహనాన్ని పక్కకు జరిపి రాకపోకలను పునరుద్ధరించారు.

ఫిట్‌నెస్‌లేని పాఠశాలల బస్సులు
●అధికారుల పరిశీలనలో బట్టబయలు


బస్సు డ్రైవర్‌తో మాట్లాడుతున్న రవాణాశాఖ అధికారులు


సూళ్లూరుపేట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలల యజమానులు విద్యార్థులను తీసుకెళ్లే బస్సుల ఫిట్‌నెస్ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు విద్యార్థుల భద్రతను గాలికొదిలేస్తున్నాయి. సాక్ష్యాత్తు రవాణాశాఖ అధికారి అనిల్ కుమార్, సీఐ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల బస్సుల ఫిట్‌నెస్ పరిశీలనలో ఈ విషయం బట్టబయలైంది. మంగళవారం సూళ్లూరుపేట జూనియర్ కళాశాల మైదానంలో సూళ్లూరుపేట, తడ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బస్సుల ఫిట్‌నెస్‌ను విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో పరిశీలించారు. కాలం చెల్లిన బస్సులు, తెరచుకోని అత్య వసర ద్వారాలు, తుప్పుపట్టి పనిచేయని సేఫ్టీ పరికరాలను చూసి అధికారులు ముక్కున వేలేసుకున్నారు. విద్యార్థులను తీసుకెళ్లే బస్సుల ఫిట్‌నెస్ విషయంలో నిర్లక్ష్యం తగదని, డ్రైవర్లు కూడా నిబంధనలు పాటించాలని రవాణాశాఖాధికారి అనిల్ కుమార్ ఆదేశించారు

నిర్వాసితులకు ఇంటి పట్టాల పంపిణీ


పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే తదితరులు

రేణిగుంట నవంబర్ 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సంతగేటు వద్ద నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జి నిర్వాసితులకు ఇంటి పట్టాలను ఎమ్మెల్యే సుధీర్ అందజేశారు. మంగళ వారం మధ్యాహ్నం సీబీఐడీ కాలనీ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని 51 మంది నిర్వాసితులకు ఇంటి పట్టాలను అందజేశారు. అలాగే మండలంలోని ఆరుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ 14.96 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణ శివార్లలోని రాజీవ్‌నగర్‌లో త్వరలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. అలాగే జనవరి నుంచి రేణిగుంట మండలానికి చెందిన పేదలకు జగనన్న లే అవుట్లలో ఖాళీగా ఉన్న భూమిలో మూడు సెంట్లు లెక్కన పట్టాలు ఇచ్చేందుకు కృషి చేస్తా అని తెలిపారు. ఎంపీడీవో రవిచంద్ర, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ట్రాన్స్‌కో డీఈ రమేష్ బాబు, ఏఈ పుణ్యకోటి, ఏవో సునీల్ కుమార్ రెడ్డి, ఈవోపీఆర్డీ ప్రభురావు, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కళత్తూరు బాధితులకు అండగా..


చీరలు పంపిణీ చేస్తున్న దాత

శ్రీకాళహస్తి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కేవీబీపురం మండలం కళత్తూరులో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన మాధురి గోల్డ్ నిర్వాహకులు చీరలు పంపిణీ చేశారు. సుమారు 250 మందికి అందజేశారు. **కేవీబీపురం,** పాతపాళెం హరిజన వాడ, అరుంధతివాడలో టీడీపీ మండల అధ్యక్షుడు రామాంజులు నాయుడు తన వంతు సాయంగా మంగళవారం ప్రతి కుటుం బానికి చీరలు పంపిణీ చేశారు. తిరుపతి పార్లమెంటు తెలుగురైతు అధ్యక్షుడు గోపీనాథ్ రెడ్డి, పార్లమెంటు యువత అధికార ప్రతినిధి సురేష్‌రెడ్డి, జనసేన అధ్యక్షుడు థామస్, నాయకులు చంద్రయ్యనాయుడు, వెంకటేష్, నాగరాజు, చంద్రారెడ్డి, దొరవేలురెడ్డి, రవిబాబు, గోపి, రమేష్, శంకరయ్య, మణి తదితరులు పాల్గొన్నారు.

పూడిక, ఆక్రమణలతో సాగునీటికి గండి
●రాయల చెరువు నీరు స్వర్ణముఖి నదిపాలు ● చాన్నాళ్లుగా చేపట్టని మరమ్మతులు




నక్కలవాగులోకి వృథాగా పోతున్న నీరు - పూడిపోయిన చిన్నకాలువ -జలకళ ఉట్టిపడుతున్న రాయలచెరువు

రామచంద్రాపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): రాయలచెరువులో నీరున్నా పూడికలు,ఆక్రమణలు సాగుకు సమస్యగా మారాయి. కొన్నేళ్లుగా మరమ్మతుకు పైసా ఖర్చు చేయకపోవడంతో ప్రధాన కాలువకు పూడిక ఏర్పడింది. దీంతో కొందరు దీనిని తమ పొలాల్లో కలుపుకున్నారు. ఫలితంగా పీవీపురం వద్ద నక్కల వంక ద్వారా చెరువు నీరు వృథాగా స్వర్ణముఖి నదిలో కలిసి సముద్రం పాలవుతోంది. చాన్నాళ్ల క్రితం 1,750 ఎకరాల విస్తీర్ణంలో రెండు గుట్టల నడుమ ఆనకట్టను కట్టి రాయలచెరువును ఏర్పాటుచేశారు. ఇది నిండితే ఐదు కిలోమీటర్ల దూరం సాగునీరు అందేది. పదేళ్లుగా వర్షాకాలంలో నీరు చేరుతూనే ఉంది. ప్రస్తుతం రెండేళ్లకు సరిపడా సాగునీరు ఉంది. 30 ఏళ్ల క్రితం చెరువు తూము నుంచి సంజీవరాయపురం వరకు ప్రధాన కాలువకు గట్టు కట్టారు. ఇది అక్కడక్కడ చీలికలు ఏర్పడి నీరు పొలాలపైకి వెళుతోంది. అక్కడి నుంచి పీవీపురం, గంగమాంబపురం, గంగిరెడ్డి పల్లి వరకు పెద్దకాలువ వచ్చి మూడు కాలువలుగా చీలి కమ్మకండ్రిగ, మిట్టూరు, నడవలూరు వరకు సాగునీరు వచ్చేది. ఈ కాలువలకు పూడిక ఏర్పడటంతో రైతులు పొలాల్లో కలుపుకొన్నారు. గతంలో పీవీపురం వద్ద నీరు కాలువల్లోకి వచ్చేందుకు గేట్లు వుండేవి. అవి ధ్వంసం కావడంతో నీరు వృథాగా పోతోంది. ప్రధాన కాలువకు పూడిక తీసి ఆక్రమణలు తొలగిస్తే దాదాపు వెయ్యి ఎకరాలకు సాగునీరు అందుతుందని ఈ ప్రాంత రైతులు చెబుతున్నారు.

కాలువ పూడిక తీయాలి



రాయలచెరువు నుంచి గంగిరెడ్డిపల్లి వరకు ప్రధాన కాలువకు పూడిక తీస్తే పొలాలకు నీరు వస్తుంది. కరెంటు ఉన్నా లేకపోయినా రైతులు ఏడాదిలో మూడు పంటలు పెట్టుకునే వసతి ఏర్పడుతుంది.

-హరినాథరెడ్డి, గంగిరెడ్డిపల్లి.

నిధులు కేటాయించండి



రాయలచెరువు అభివృద్ధికి నిధులు కేటాయించాలి. చెరువుకట్టను పటిష్టంగా తయారు చేయాలి. ఇబ్బందిగా మారిని ప్రధాన కాలువకు మరమ్మతులు చేస్తే మూడు కిలోమీటర్ల దూరం రైతులకు నీరు అందుతుంది.

-ఎం.హరి, గంగిరెడ్డి పల్లి

అమ్మవారి బ్రహ్మోత్సవాలకు పక్కాగా ఏర్పాట్లు
● 20న అమ్మవారి దర్శనానికి రాష్ట్రపతి రాక ● ఏర్పాట్లు పరిశీలించిన టీటీడీ ఈవో,అధికారులు


బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, కలెక్టర్ వెంకటేశ్వర్ తదితరులు

తిరుచానూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. మంగళవారం ఆయన కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి తిరుచానూరులో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏటా పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా ప్రణాళికాయుతుంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పంచమి తీర్థం రోజున 75వేలమంది భక్తులు వచ్చే అవకాశమున్న అన్నప్రసాదాలు సిద్ధం చేసుకోవాలన్నారు. పటిష్ట క్యూలైన్లు, జర్మన్‌షెడ్లు ఏర్పాటుతోపాటు పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. దాదాపు 600మంది పోలీసులు, 700మంది టీటీడీ సెక్యూరిటీ, 900మంది శ్రీవారి సేవకులు, 2వేలమంది పారిశుధ్య కార్మికులు సేవలు అందిస్తారన్నారు. బ్రహ్మోత్సవాల జరిగే సమయంలో అమ్మవారిని ఈనెల 20 రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దర్శించుకోనున్న క్రమంలో భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ శ్రీవారి ఆలయం నుంచి తిరుచానూరు వరకు సారె ఊరేగింపు సందర్భంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

టీటీడీ జేఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ 17న రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టువస్త్రాలు సమర్పించనున్నారని తెలిపారు. ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ తొక్కిసలాటలు, తోపులాటలు లేకుండా భారీస్థాయిలో పోలీసు సిబ్బందిని నియమిస్తున్నామన్నారు. సీవీఎస్వో మురళీకృష్ణ, అదనపు ఎస్పీ రవి మనోహరాచారి,డీఎస్పీ ప్రసాద్, డిప్యూటీ ఈవో హరీందర్‌నాథ్, అర్చకులు బాబుస్వామి, మణికంఠ స్వామి,ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

కోలుకుంటున్న కళత్తూరు




చీరల పంపిణీలో సీపీఎం నాయకులు అంగన్‌వాడీ కేంద్రం వద్ద బురద తొలగింపు పనులు - వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆదిమూలం

కేవీబీపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాయలచెరువు నీటి ఉధృతికి నీట మునిగిన కళత్తూరు కోలుకుంటోంది. మంగళవారం అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలల్లోని బురదను ఎక్సకవేటర్‌తో తొలగించే పనులు ప్రారంభమయ్యాయి. ప్రాథమిక పాఠశాల రికార్డులు, పత్రాలను ఆరబెట్టారు. అంగన్‌వాడీ కొత్త పాఠశాలలో వైద్య శిబిరం కొనసాగుతోంది. అలాగే గ్రామంలో పారిశుధ్య పనులు జరిగాయి. ఇంకా కొన్ని రోజుల వరకు నీటిని ట్యాంకర్ల ద్వారా, వాటర్ బాటిళ్లు కూడా పంపిణీ చేస్తామని ఎంపీడీవో మాలతి చెప్పారు. కళత్తూరు దళితవాడలో సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.నాగరాజు ఆధ్వర్యంలో చీరలు, చిన్నపిల్లలకు డ్రెస్‌లు పంపిణీ చేశారు. దాసరి జనార్దన్, రాజేశ్వరి, జ్ఞానమ్మ, కవిత, సరళ, మునిశంకర, నాగరాజు పాల్గొన్నారు. ఇక ఎమ్మెల్యే ఆదిమూలం కళత్తూరులో పర్యటించారు. అధికారులను సహాయక చర్యలపై వివరాలు అడిగితెలుసుకున్నారు. ఇళ్లకు వెళ్లి బాధితులను పరామర్శించారు. వైద్య సేవలను పట్ల అశ్రద్ధ చేయవద్దని వైద్యాధికారి రామ్‌నాయక్‌కు సూచించారు. తహసీల్దారు రోశయ్య పాల్గొన్నారు. అలాగే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హరిజనవాడలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, పెన్నులు,పెన్సిళ్లను పంపిణీ చేశారు. భగవత్ రవి తదితరులు పాల్గొన్నారు.

ఇంటికో ఇండస్ట్రియలిస్టు లక్ష్యం

చిత్తూరు రూరల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.చిత్తూరు రూరల్ మండలం ఫైప్ వెంకటాపురంలోని 68 ఎకరాల్లో రూ.14.30కోట్లతో తలపెట్టిన ఇండస్ట్రియల్ పార్కుకు మంగళవారం ఆయన వర్చువల్‌గా భూమిపూజ చేశారు.అలాగే పుంగనూరు మండలం చదళ్ల గ్రామంలో 21.80 ఎకరాల విస్తీర్ణంలో రూ.9.50 కోట్ల వ్యయంతో ఒక ఇండస్ట్రియల్ పార్కుకు, నగరి మండలం మాంగాడు గ్రామంలో రూ.17.30 కోట్ల వ్యయంతో 20 ఎకరాల్లో మరో పార్కుకు,కుప్పం మండలం పాలార్లపల్లెలో రూ.206.16 లక్షలతో ఐదెకరాల్లో ఎఫ్ఎఫ్‌సీ(ఫ్లోటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్) పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని పారిశ్రామికవేత్తలుగా యువత ఎదగాలన్నారు.ఈ సందర్భంగా చిత్తూరుకు చెందిన మైథిలి అనే మహిళ మాట్లాడుతూ ఆర్‌జే రిఫైనరీ పేరుతో వేస్ట్ ఆయిల్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను జీడీనెల్లూరులోని ఏపీఐఐసీ పార్కులో ఏర్పాటు చేసేందుకు ఏప్రిల్ నెలలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు. మైథిలిని సీఎం చంద్రబాబు అభినందించారు.కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, చుడా ఛైర్‌పర్సన్ హేమలత, మేయర్ అముద, శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఎస్.మురళీమోహన్, సీఆర్ రాజన్, నాయకులు చంద్రప్రకాష్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

పంటలపై ఏనుగుల మంద దాడి



ఏనుగులు తొక్కేసిన వరిని చూపుతున్న రైతు - గజరాజులు విరిచేసిన మామిడి చెట్టు

బంగారుపాళ్యం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పంటపొలాలపై ఏనుగుల మంద దాడి చేసింది. వరి, అటరి, మామిడి పంటలకు నష్టం కల్గజేశారు. బంగారుపాళ్యం మండలంలోని టేకుమంద గ్రామ సమీపంలోని ఎగువ కామాక్షమ్మ చెరువు సమీపంలోని పంటలపై సోమవారం రాత్రి 13 ఏనుగుల మంద దాడి చేసింది. దీనిపై అటవీ అధికారులకు సమాచారం ఇచ్చినా రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కౌసల్యకు చెందిన ఎకరం వరి పంట,పరిదేశికి చెందిన ఎకరం వరి, మామిడి చెట్లను, గోవిందయ్య, రేణుకమ్మలకు చెందిన ఒకటిన్నర ఎకరం వరి, అరటి చెట్లను తొక్కి నాశనం చేశాయని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం ఏనుగుదాడుల నుంచి శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు వేడుకుంటున్నారు.

కాణిపాకంలో వైభవంగా విశేష ద్రవ్యాహుతి



పూజాద్రవ్యాలను తీసుకొస్తున్న ఏఈవో రవీంద్రబాబు- వరసిద్ధుడి ఉత్సవర్లకు హారతి ఇస్తున్న పండితులు

ఐరాల(కాణిపాకం), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలలో భాగంగా వరసిద్ధుడి ఆలయంలో విశేష ద్రవ్యాహుతిని వేదపండితులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ప్రధాన ఆలయం నుంచి ఏఈవో రవీంద్రబాబు తన సిబ్బందితో కలసి పూర్ణాహుతి పూజా ద్రవ్యాలను ఉదయం అలంకార మండపం ఉన్న కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అక్కడ సద్ధి, బుద్ధి సమేత వరసిద్ధుడి ఉత్సవర్లను కొలువుదీర్చి విశేష సంధి, రెండవ కాలపూజ, స్థండిలమండలేశ్వర పూజ, హోమం, వ్రత సమర్పణ, రెండవ పవిత్ర సమర్పణ, విశేష ద్రవ్యాహుతి, పూర్ణాహుతి, దీపారాధన చేశారు. సాయంత్రం విశేషసంధి, మూడవకాలపూజ, స్థండిలమండలేశ్వర పూజ, హోమం, వ్రత సమర్పణ, మహాపవిత్ర సమర్పణ, విశేష ద్రవ్యాహుతి, పూర్ణాహుతి, దీపారాధనను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు సోమశేఖర్ గురుకుల్, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు బాలాజీనాయుడు, చిట్టిబాబు పాల్గొన్నారు.

చెరువుల ఆక్రమణపై చర్యలు తీసుకోండి


మంత్రి నిమ్మలకు విన్నవిస్తున్న కోడూరు బాలసుబ్రమణ్యం

తిరుపతి (నేర వార్తలు), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని ప్రధాన చెరువుల అబివృద్ధి, సుందరీకరణతో పాటు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం విన్నవించారు. ఆక్రమణలు, మురుగు నీటి ప్రవాహం, మట్టి పేరుకుపోవడం వంటి కారణాలతో కొన్ని చెరువులు దెబ్బతిన్నాయన్నారు. దీంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గి, నగరంలో వరద ప్రమాదాలు పెరుగుతున్నాయని చెప్పారు. అవిలాల చెరువు, పేరూరు చెరువు, రామాపురం చెరువు, కపిలతీర్థం చెరువు, తిమ్మినాయుడుపల్లి, శ్రీనివాస మంగాపురం చెరువులను శుద్ధి చేయడం, కట్టలను బలపరచడం వంటి పనులు చేపట్టాలని కోరారు. పూలవానిగుంట చెరువు స్థలంలో లేఔట్లు, అనధికార నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. చెన్నయ్యగుంట చెరువు, అన్నా చెరువు కూడా ఆక్రమణలకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అవిలాల, పేరూరు, రామాపురం, పూలవానిగుంట చెరువులను అనుసంధానించాలన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయంతో ఆక్రమణలకు చోటు లేకుండా పర్యవేక్షించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం


ఎస్వీఎం శ్రీధర్‌ను సత్కరిస్తున్న ఆర్సీ మునికృష్ణ తదితరులు

తిరుపతి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన తిరుపతి 35వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు ఎస్వీఎం శ్రీధర్‌ను నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో మంగళవారం శ్రీధర్‌కు సన్మానం చేశారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ శ్రీధర్ తండ్రి ఎస్వీఎం సుబ్రమణ్యం టీడీపీ అధినేత చంద్రబాబుకు సన్నిహితుడుగా ఉండేవారని, పార్టీకోసం ఎంతో శ్రమించారన్నారు. రాష్ట్ర రజక డైరెక్టర్ కరాటే చంద్ర, కనీస వేతనాల రాష్ట్ర డైరెక్టర్ జయరామిరెడ్డి, నాయకులు సుబ్బు యాదవ్, జగ్గా, గంజి సుధాకర్‌రెడ్డి, రవితేజ నాయుడు, నాగప్రతాప్, చంద్రారెడ్డి, మైనం సురేష్, చంద్ర, సుజాతమ్మ, పెంచలయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

కలత్తూరు విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

- ఎస్వీయూ బస్సులో సామగ్రిని పంపిన ఎస్‌ఎఫ్‌ఐ


బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ భూపతి నాయుడు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కలత్తూరు వరద బాధిత విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు పుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సామగ్రిని ఎస్వీయూకు చెందిన బస్సులో సిద్ధం చేయగా, మంగళవారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతి నాయుడు వర్సిటీ పరిపాలనా భవనం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలిచిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను ఆయన అభినందించారు. సేవా కార్యక్రమాలకు బస్సు కేటాయించినందుకు రిజిస్ట్రార్ భూపతి నాయుడుకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, రవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్, వినోద్, పవిత్ర, రెడ్డి కుమార్, యూనివర్సిటీ నాయకులు నరసన్న, షేక్షావలి, తిరుమలేష్, శ్రీను నాయక్, తిప్పేస్వామి, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఐటీ రంగ అభివృద్ధికి సీఎం కృషి

తిరుపతి(ఎంఆర్‌పల్లె), నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ఐటీ రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని టెక్నాలజీ కంపెనీస్ ఆఫ్ ఏపీ అధ్యక్షుడు రాయల వంశీకృష్ణ అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఐటీ ప్రోత్సాహక బకాయిలను సీఎం చంద్రబాబు రెండు రోజుల క్రితం విడుదల చేశారన్నారు. ఐటీ రంగంలో పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాల ద్వారా ఉద్యోగ అవకాశాలు సృష్టించి రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతున్నారన్నారు. రాష్ట్రంలో ఒక శక్తివంతమైన ఐటీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేసే దిశగా మంత్రి లోకేష్ చర్యలు తీసుకున్నారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీకాప్ ప్రతినిధులు మురళి లింగా, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల ధర్నా



తిరుపతి (నేరవిభాగం), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పుత్తూరు బార్ అసోసియేషన్ సమీపంలో న్యాయవాది ఎ.రాజశేఖర్‌పై జరిగిన హత్యాయత్నానికి నిరసనగా తిరుపతి బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకొని ఎస్పీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నిరసనలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు గల్లా సుదర్శన్ రావు, తిరుపతి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గజేంద్ర, వైస్ ప్రెసిడెంట్ మునెయ్య, ప్రధాన కార్యదర్శి విద్యానాథ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు, న్యాయవాదులు ర్యాలీలో పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖలో ఏడీలకు పదోన్నతులు

అమరావతి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పశుసంవర్ధక శాఖలో 24 మంది అసిస్టెంట్ డైరెక్టర్లకు డిప్యూటీ డైరెక్టర్లుగా తాత్కాలిక పదోన్నతి కల్పించి, పోస్టింగ్‌లు ఇస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీఅయ్యాయి. వీరిలో దుత్తలూరులోని ప్రసన్న ఆంజనేయరెడ్డిని చిత్తూరు వెటర్నరీ పాలి క్లినిక్‌కు, కురిచేడులోని సయ్యద్ రసూల్‌సాహెబ్‌ను మదనపల్లెకు, రాపూరులోని అనిల్‌కుమార్‌ను తిరుపతికి, కుప్పంలోని కుమారిని తిరుపతి డీఎల్‌డీఏ ఈవోగా, తిరుపతి ఎస్వీవీయూలోని బైరాగిని విశాఖ స్మైల్‌కు పోస్టింగ్ ఇచ్చారు.

జేఎన్‌టీయూ అవార్డుల ప్రదానోత్సవం

అనంతపురం రూరల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): అనంత పురం జేఎన్‌టీయూలో మంగళవారం యూనివర్సిటీ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. వీసీ సుదర్శనరావు మాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులు వారు సాధించిన అవార్డులు, పేటెంట్స్ గురించి వర్సిటీకి సమాచారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా అధ్యాపకులు తమ దగ్గరున్న సమాచారాన్ని వర్సిటీకి అందించాలన్నారు.ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వసుంధర, యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల హెచ్ఓడీలు, సీనియర్ ఆచార్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు. యూనివర్సిటీ పరిధిలో అటానమస్ కళాశాలలకు సంబంధించి బెస్ట్ టీచర్లుగా ఎన్నికైన వారి కి అవార్డులను అందజేశారు. వీరిలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి హరినాథ్ (వేము ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పి.కొత్తకోట), ఉమామహేశ్వరి (శ్రీనివాస ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, చిత్తూరు)వున్నారు. బెస్ట్ ఉమెన్ కో-ఆర్డినేటర్‌గా రేణుకాదేవి(వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, తిరుపతి) ఎంపికయ్యారు.

పవన్‌కల్యాణ్‌పై మాట్లాడే అర్హత భూమనకు లేదు: కిరణ్ రాయల్



తిరుపతి(ఎంఆర్‌పల్లె), నవంబరు 11(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ గురించి మాట్లాడే అర్హత టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డికి లేదని జనసేన నేత కిరణ్‌రాయల్ అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ వస్త్రధారణపై చేసిన వ్యాఖ్యలు భూమన స్థాయిని తగ్గించేవిగా ఉన్నాయన్నారు. వైసీపీ పాలనలో ఎర్రచందనం స్మగ్లింగ్ ఎక్కువగా జరిగిందని, ఈ అక్రమాలకు భూమన, ఆయన సహచరులు బాధ్యులన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎర్రచందనం స్మగ్లింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పవన్‌కల్యాణ్ భవిష్యత్తులో సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అంబటి రాంబాబుకు జ్ఞానోదయం అయ్యిందని, భూమనకు ఎపుడు అవుతుందోనంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. త్వరలోనే కల్తీ నెయ్యి కుంభకోణం కూడా బయటపడుతుందన్నారు. ఆకేపాటి సుభాషిణి, ఆముదాల వెంకటేష్, మనోజ్, మునీంద్ర, లోకేష్, ఆదికేశవ తదితరులు పాల్గొన్నారు.

శబరిమల యాత్రకు ప్రత్యేక బస్సులు

తిరుపతి(ఆర్టీసీ), నవంబరు 11(ఆంధ్రజ్యోతి): కేరళలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసినట్లు తిరుపతి డిపో మేనేజర్ సురేంద్రకుమార్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే అయ్యప్పభక్తుల 11 బృందాలు బస్సులను ముందస్తుగా నమోదు చేసుకున్నారని గుర్తు చేశారు. కొత్త బస్సులు అందుబాటులో ఉన్నాయని, ఇద్దరు సుదీర్ఘ అనుభవం కలిగిన డ్రైవర్లను పంపుతామన్నారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఎటువంటి ఆర్టీవో పన్నులు, అదనపు పన్నులు చెల్లించవసిన అవసరం లేదు. ఉచిత పార్కింగ్ సదుపాయం, వంట మనుషులు, గురుస్వామి, అటెండర్‌తో కలిపి ఏడు మందికి ఉచిత ప్రయాణం ఇస్తామన్నారు. ఆసక్తిగల అయ్యప్ప భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9959225670, 8919188133, 7382881507 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

ఇద్దరు బాలికల మిస్సింగ్


నక్షత్ర, అలేఖ్య

తిరుపతి (నేర వార్తలు), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): తిరుపతి రూరల్ మండలం సాయి నగర్‌లో ఇద్దరు బాలికలు తప్పిపోయారు. ఓ బాలికల వసతి గృహంలో నక్షత్ర, అలేఖ్య అనే ఇద్దరు బాలికలు టాయ్‌లెట్‌కు వెళుతున్నామని చెప్పి వెళ్లి తిరిగిరాలేదు. దీనిపై వార్డెన్ శ్రీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తిరుపతి రూరల్ సీఐ చిన్నగోవిందు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

- మరొకరికి గాయాలు


గాయపడిన వెంకటరెడ్డి

తిరుపతి (నేర వార్తలు), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లి గ్రామం దగ్గర బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో స్కూటరిస్టు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. మృతుడు పేరూరుకు చెందిన వెంకటరెడ్డిగా పోలీసులు గుర్తించారు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తిరుపతి రూరల్ సీఐ చిన్నగోవిందు తెలిపారు.

కళత్తూరు దళితవాడకు శాశ్వత పరిష్కారం చూపండి

తిరుపతి(కలెక్టరేట్), నవంబరు 11(ఆంధ్రజ్యోతి): కళత్తూరు దళితవాడకు శాశ్వత పరిష్కారం చూపాలని డీఆర్వో నరసింహులును సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లో డీఆర్వోను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలచెరువు ఘటనలో కళత్తూరు దళితవాడ ప్రజలు సర్వం కోల్పోయారన్నారు. వారికి ప్రభుత్వం నుంచి సురక్షిత ప్రాంతాల్లో ఇంటి స్థలాలు ఇప్పించి, వ్యవసాయ భూమిని కూడా కేటాయించాలని కోరారు.

6న సైన్స్‌సెంటర్‌లో బాలోత్సవం

మంగళం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): రీజనల్ సైన్స్‌సెంటర్‌లో డిసెంబరు 6, 7 తేదీల్లో నాలుగవ ఎడిషన్ బాలల విజ్ఞాన ఉత్సవం నిర్వహిస్తున్నట్లు రీజనల్‌సైన్స్ సెంటర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాస నెహ్రూ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు సైన్స్‌ఫెయిర్, సైన్స్ డ్రామా, ఐడియా థాన్ పోటీలను నిర్వహించనున్నామన్నారు. ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు జూనియర్, సీనియర్ గ్రూప్‌లుగా విభజించి పోటీలు పెడుతామన్నారు. వివరాలకు 0877-2286202, 7989694681 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

పవన్ కల్యాణ్‌పై ఆరోపణలు మానుకోవాలి

తిరుపతి(ఎంఆర్‌పల్లె), నవంబరు 11(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌పై అర్థరహిత ఆరోపణలను టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మానుకోవాలని జనసేన నాయకుడు రాజారెడ్డి అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఎర్రచందనం స్మగ్లింగ్ ఎక్కువగా జరిగిందన్నారు. చోటామోటా నాయకులు కూడా అధికారులను బెదిరించేస్థాయికి చేరారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎర్రచందనం అక్రమ రవాణాకు దాదాపు అడ్డుకట్ట పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనాయకులు తదితరులు పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చేదెప్పుడో...?


పనులు పూర్తి అయిన అండర్ బ్రిడ్జి

తిరుపతి(సెంట్రల్), నవంబరు 11(ఆంధ్రజ్యోతి): తిరుపతి - రేణిగుంట రైలు మార్గంలో పద్మావతి ఫ్లోర్ మిల్లు ఎదుట వున్న రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి పనులు పూర్తి అయ్యాయి. గత నెల 10వ తేదీకి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అధికారులు తెలిపారు. మరో నెల రోజులు గడిచినా అందుబాటులోకి రాలేదు. దీంతో ఈ బ్రిడ్జిని ఎప్పటికి అందుబాటులోకి తీసుకొస్తారోనని ప్రజలు, కార్మికులు ఎదురుచూస్తున్నారు. గత ఏడాది నుంచి తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని శెట్టిపల్లి గ్రామస్తులు, సీఆర్ఎస్ కార్మికులు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను వివరణ కోరగా, అండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యిందని, సేఫ్టీ ప్రమాణాల మేరకు అధికారుల సూచనలతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. సేఫ్టీ అధికారుల అనుమతి వచ్చిన వెంటనే ప్రజలకు అందుబాటులోకి తెస్తామని వివరించారు.

బహుముఖ కృషీవలుడు తూమాటి దోణప్ప


సభలో మాట్లాడుతున్న తూమాటి సుధాకర్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పరిశోధకుడిగా, అధ్యాపకుడిగా, పాలనా దక్షుడుగా తూమాటి దోణప్ప బహుముఖమైన కృషిని సాగించారని ఆయన తనయుడు తూమాటి సుధాకర్ పేర్కొన్నారు. పద్మావతి మహిళా యూనివర్సిటీ తెలుగు విభాగంలో మంగళవారం చేపట్టిన తూమాటి దోణప్ప శత జయంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తన తండ్రి దోణప్ప రాసిన మరిన్ని రచనలు వెలుగులోకి రావలసిన అవసరం ఉందన్నారు. తమకు అనేక రాతప్రతులు లభించాయనీ, ఇందులో పద్య సాహిత్యం, జానపద సంబంధ అంశాలు ఉన్నాయన్నారు. వీటిని ప్రచురించే ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పారు. అన్నమాచార్య ప్రాజెక్టు అధికారి మేడసాని మోహన్ మాట్లాడుతూ.. సంప్రదాయ సాహిత్యంపై కృషిచేసిన తూమాటి దోణప్పపై తనకు గురుభావం ఉందన్నారు. సభాధ్యక్షత వహించిన తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ కొలుకలూరి మధుజ్యోతి మాట్లాడుతూ.. దోణప్ప తెలుగు సాహిత్య ఉన్నతికి గొప్ప కృషి చేశారన్నారు. ఆయనలోని శ్రమించే తత్త్వం, పాండిత్యం ఈ తరం సాహిత్య పరిశోధకులకు స్ఫూర్తిని కలిగిస్తుందని అభిప్రాయపడ్డారు. ఎస్వీయూ తెలుగు విశ్రాంతాచార్యులు గార్లపాటి దామోదర నాయుడు, ఓఆర్ఐ డైరెక్టర్ పీసీ వెంకటేశ్వర్లు, పద్మావతి డిగ్రీ కాలేజీ తెలుగు విభాగాధిపతి కృష్ణవేణి, ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ తెలుగు విభాగాధిపతి భీమన్న, ఓఆర్ఐ ప్రాజెక్టు అసిస్టెంట్ రాజశేఖర్, ఎస్వీయూ తెలుగు రీసెర్చ్ స్కాలర్ రమేష్‌లు తూమాటి దోణప్ప చేసిన పరిశోధనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు డాక్టర్ సుభాషిణి, డాక్టర్ యువశ్రీ, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి నిమ్మలకు ఆత్మీయ స్వాగతం


మంత్రి నిమ్మల రామానాయుడితో కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి(కలెక్టరేట్), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): తిరుపతికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడుకు పద్మావతి అతిథి గృహం వద్ద కలెక్టర్ వెంకటేశ్వర్ పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయస్వాగతం పలికారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధిపై మంత్రితో కలెక్టర్ చర్చించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న సుగుణమ్మ తదితరులు

తిరుపతి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి వచ్చిన రూ.43,584ల చెక్కును ఏపీజీబీసీ చైర్మన్, తిరుపతి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ సుగుణమ్మ లబ్ధిదారుకు అందజేశారు. మంగళవారం ఆమె నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ ఇతర నేతల సమక్షంలో పంపిణీ చేశారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న సీఎం చంద్రబాబుకు సుగుణమ్మ ధన్యవాదాలు తెలిపారు.

తిరుమల తిరుపతిలో భద్రతను పెంచాలి

తిరుపతి(జీవకోన), నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో జరిగిన బాంబు బ్లాస్టు నేపథ్యంలో తిరుమల తిరుపతిలో భద్రతను మరింత పెంచాలని బీజేపీ నేత నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో కారు బాంబు బ్లాస్టు ఘటనలో అమాయకుల ప్రాణాలను బలి తీసుకున్న ఉగ్రవాదుల పిరికి పంద చర్యలను యావత్ భారతావని ముక్త కంఠంతో ఖండిస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఉగ్రవాదాన్ని నామరూపాలు లేకుండా చేస్తుందన్న అక్కసుతో అమాయక ప్రజలను టార్గెట్ చేస్తున్న దుర్మార్గులను బహిరంగంగా శిక్షించాలన్నారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే ప్రతిమార్గంలో నిరంతర నిఘా పెంచాలన్నారు.

చిత్తూరు ఏడీఏ సావిత్రికి జరిమానా

- రాయచోటిలో పనిచేసినప్పుడు పరాకాష్టకు చేరిన అవినీతి ఫలితం
- సాటి ఉద్యోగుల నుంచే లంచాలు వసూలు చేయడంపై నాలుగేళ్ల విచారణ

కలికిరి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏడీగా పనిచేస్తున్న సావిత్రికి జరిమానా విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అన్నమయ్య జిల్లా రాయచోటిలో పనిచేసిన కాలంలో ఆమె కింది ఉద్యోగుల నుంచి లంచాల కోసం పీడించినట్లు ఆరోపణలొచ్చాయి. నాలుగేళ్లుగా దీనిపై కొనసాగిన విచారణ అనంతరం సావిత్రి వైపు నుంచి సంజాయిషీలు, వివరణలు తీసుకున్న తరువాత తాజాగా ఆమెకు రెండు ఇంక్రిమెంట్లు పూర్తి సర్వీసు కాలంలో (క్యుమ్యులేటివ్ ఎఫెక్ట్‌తో) కోత విధిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.డబ్బులు డిమాండ్ చేస్తూ ఏడీఏ సావిత్రి వేధింపులు భరించలేక రాయచోటి డివిజన్‌లోని సచివాలయ వ్యవసాయ, పశుసంవర్థక సహాయకులు, వీఏఏలు, ఎంపీఈవోలు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన అప్పటి కడప జాయింట్ కలెక్టర్ విచారణ నిర్వహించి సావిత్రి నిర్వాకాలపై 2021 మే 15 ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి పంపారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కమిషనరును ప్రభుత్వం ఆదేశించింది. సావిత్రి నుంచి వివరణలు తీసుకున్న అనంతరం గుంటూరు జేడీఏ వి.డి.కె.కృపాదాస్‌ను, డీడీఏ ఎన్‌సీహెచ్ బాలూనాయక్‌లను విచారణాధికారులుగా నియమించారు. ఆ తరువాత గుంటూరు అదనపు డైరెక్టర్ బి.ప్రసాద్ చేత కూడా విచారణ జరిపించారు. మొత్తం మీద అన్ని విచారణల్లోనూ సావిత్రి అవినీతికి పాల్పడ్డట్లు పూర్తి ఆధారాలున్నట్లు నివేదికలు ప్రభుత్వానికి అందాయి. చివరిసారిగా సావిత్రి వైపు నుంచి వివరణలు తీసుకున్న అనంతరం ఆమె పూర్తి సర్వీసు కాలంలో రెండు ఇంక్రిమెంట్లు కోత విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు వ్యవసాయ శాఖ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.

టీడీపీ పార్లమెంటరీ కార్యాలయానికి సొంత స్థలం మంజూరుపై హర్షం



మాట్లాడుతున్న నరసింహ యాదవ్

తిరుపతి(ఎంఆర్‌పల్లె), నవంబరు 11(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో టీడీపీ పార్లమెంటరీ కార్యాలయానికి సొంత స్థలం మంజూరుపై టీడీపీ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు నరసింహ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలం అవిలాల వద్ద రెండు ఎకరాల స్థలాన్ని టీడీపీ కార్యాలయ సొంత భవనానికి మంజూరు చేయడం హర్షణీయమన్నారు. ఇందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని టీడీపీ ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. నాయకులు, అభిమానులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

సమస్యలపై స్పందించిన టౌన్ ఈఈ


విద్యుత్ వైర్లపై చెట్టు కొమ్మలు తొలగించిన అధికారులు

తిరుపతి(ఆటోనగర్), నవంబరు 11(ఆంధ్రజ్యోతి): డయల్ యువర్ సీఎండీ కార్యక్రమంలో తిరుపతి టౌన్ డివిజన్ పరిధిలో వచ్చిన రెండు సమస్యలను వెంటనే పరిష్కరించామని ఈఈ సి.గంగాధర్ రెడ్డి తెలిపారు. సీఎండీకి ఫిర్యాదులు వచ్చిన క్రమంలో మంగళవారం చెట్టు కొమ్మలు తొలగించామని, విద్యుత్ స్థంభాన్ని మార్పు చేశామని ఆయన తెలిపారు.

రైతుబజారులో చెత్త తొలగింపు


రైతుబజారులో చెత్తను తొలగించిన దృశ్యం

తిరుపతి (ఆటోనగర్), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): రైతు బజారులో రోజు రోజుకు పెరిగిపోతున్న చెత్తను తొలగించాలని ఆంధ్రజ్యోతిలో వార్త ప్రచురితం కావడంతో నగర పాలక అధికారులు వెంటనే స్పందించారు. రైతు బజారులో వున్న చెత్తను మంగళవారం తొలగించారు. ఆ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లి పరిశుభ్రత ప్రమాణాలు పాటించారు. రోజువారిగా వ్యర్థాలను తొలగిస్తామని అధికారులు తెలిపారు. చెత్తను తొలగించడంతో రైతులు, వ్యాపారులు ధన్యవాదాలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME

I, POTUGARI DHARANI, C/o P VENKATESWARULU, R/o D.No.1-134, Sanappa Colony, Beside Saptagiri Grameena Bank, Avilala, Tirupati Rural, Tirupati dist., AP. my son name changed from HEMAL POTUGARI (my son old name) to POTUGARI HEMAL (my son new name)
AJT -1815

PASSPORT LOST

I, HEMANTH KUMAR NANDIPATI, S/o Madhavaiah Nandipati, R/at D.No.4-1-106, Patnool Street, Tirupati, Tirupati Dist, AP–517501, have lost my Indian Passport No. T5250355 was lost on 02-11-2025 near Sri Kodanda Ramalayam Temple, Tirupati. If found, Pls Contact above.
AJT -1814

అమ్మకానికి కలదు

రంగంపేట శ్రీ విద్యానికేతన్ కళాశాల ఎదురుగా, దక్షిణం వైపు వున్న 66 అంకణాల భూమి అమ్మకానికి అందుబాటులో వుంది. ఇది తిరుపతి, మదనపల్లె ప్రధాన రహదారి నుండి 15 అడుగుల దూరంలో వుంది. సంప్ర. : 80086 85569
AJT -246170

CHANGE OF NAME

I, Ratakonda Pavanakumari (Old Name), W/o Ratakonda Murali Manohar Prasad, R/o D.No. 9-72 Amaravathi Nagar, Tirupati, Tirupati Dist, A.P.-517502, I Changed My Name to Ratakonda Pavana Prasad. Henceforth I will be known as RATAKONDA PAVANA PRASAD
AJT -1008

WANTED

శ్రీ రామదూత కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు అకౌంటెంట్స్ మరియు టెలికాలర్స్ (స్త్రీలు మాత్రమే) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: 93904 14081
AJT -1808

పాఠకులకు ముఖ్యగమనిక


క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

ధిక్కార స్వరం.. అందెశ్రీ

- సంస్మరణ సభలో వక్తల నివాళి


అందెశ్రీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న దృశ్యం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): రచయితగా, గాయకుడిగా తెలుగు నేలపై ఒక ధిక్కార స్వరంగా అందెశ్రీ నిలిచారని పలువురు వక్తలు నివాళి అర్పించారు. వేమన విజ్ఞాన కేంద్రం, సాహితీ స్రవంతి సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం సీపీఎం జిల్లా కార్యాలయంలో అందెశ్రీ సంస్మరణ సభ చేపట్టారు. ఇందులో నగర ప్రముఖులు టెంకాయల దామోదరం, సీనియర్ జర్నలిస్టు ఆలూరి రాఘవశర్మ, వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున, సాహితీ స్రవంతి కన్వీనర్ వెంకటరమణ, తిరుపతి జిల్లా రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సాకం నాగరాజ, మన్నవ గంగాధరప్రసాద్, ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పెంచలయ్య, ఈతరం కవితా వేదిక ప్రతినిధి తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రజా పక్షం వహించిన సాహిత్యవేత్త అందెశ్రీ అని కొనియాడారు. అందెశ్రీ పాటలు ప్రజల మనసులో పదిలంగా ఉంటాయని అన్నారు. ఈ తరం కవులు, కళాకారులకు అందెశ్రీ జీవితం ఆదర్శనీయమని పేర్కొన్నారు. జానపద కళాకారులు కడివేటి మునిరత్నం, రెడ్డి ప్రసాద్, సోమశేఖర్ తదితరులు అందెశ్రీ రాసిన పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో సాహిత్యవేత్తలు గురునాథం, రెడ్డెప్ప, నెమిలేటి కిట్టన్న, మునిరాజు తదితరులు పాల్గొన్నారు.


శ్రీవారి సేవలో ప్రముఖులు

కార్తికేయ మిశ్రా - ఎంవీ నరసింహారావు - శోభా చంద్రశేఖర్

తిరుమల, నవంబరు11(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని మంగళవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో.. ఏపీ సీఎం అడిషనల్ సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండియన్ మాజీ క్రికెటర్ ఎంవీ నరసింహారావు, తమిళహీరో విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్ ఉన్నారు.

వృద్ధాప్యంలోనూ తగ్గేదేలే...

● ఈత పోటీల్లో తిరుపతివాసుల ప్రతిభ


బంగారు పతకాలు, ప్రశంసాపత్రంతో వెంకటేష్

తిరుపతి(క్రీడలు), నవంబరు 11(ఆంధ్రజ్యోతి): విజయవాడలో గత ఆదివారం జరిగిన 6వ మాస్టర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అక్వాటిక్ చాంపియన్‌షిప్ పోటీల్లో తిరుపతికి చెందిన ఎ.వెంకటేష్(67), సి.జయశంకర్(58) ప్రతిభ కనబరిచారు. వేర్వేరుగా బ్యాక్, బ్రెస్ట్ స్ట్రోక్, ఫ్రీస్టయిల్ విభాగాలలో వెంకటేష్‌కు నాలుగు బంగారు, జయశంకర్‌కు రెండు చొప్పున సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. దీంతో నిర్వాహకులు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. వీరిరువురు స్థానిక శ్రీనివాస క్రీడా సముదాయంలో స్విమ్మింగ్ శిక్షణ తీసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్‌డీవో శశిధర్, కోచ్ చక్రవర్తి, పలువురు క్రీడాకారులు, ప్రముఖులు వారిని అభినందించారు.


సిల్వర్, బ్రాంజ్ పతకాలు, ప్రశంసాపత్రంతో జయశంకర్

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 24 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 4 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

ఆదివారం హుండీ ఆదాయం : రూ.4.01 కోట్లు

సోమవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు : 76,096

తలనీలాలు సమర్పించినవారు: 26,289



ర్యాగింగ్‌కు పాల్పడితే జైలుకే..!

● ఎస్పీ సుబ్బరాయుడు


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ర్యాగింగ్ అనేది సరదా కాదనీ, అదొక అమానుషమైన విషయమని ఎస్పీ సుబ్బరాయుడు పేర్కొన్నారు. ఎవరైనా ఎక్కడైనా ర్యాగింగ్‌కు పాల్పడినట్టు తమ దృష్టికి వస్తే జైలుకు పంపి కఠిన శిక్ష అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎస్వీయూనివర్సిటీ శ్రీనివాసా ఆడిటోరియంలో మంగళవారం స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ విభాగం ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ కొత్తగా యూనివర్సిటీలో అడుగు పెట్టిన విద్యార్థులను భయపెట్టకుండా స్నేహపూర్వకంగా ప్రోత్సహించడం ప్రతి సీనియర్ బాధ్యత అని గుర్తు చేశారు. ర్యాగింగ్ ద్వారా ఎవరికీ ఆనందం రాదని, ఎదుటివారికి మానసిక క్షోభను కలిగిస్తుందన్నారు. అలాంటి ఘటనలు జరిగితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ర్యాగింగ్ ఘటనపై ఫిర్యాదు చేసిన వారికి పూర్తి రక్షణ, న్యాయం అందిస్తామని వివరించారు. ఎస్వీయూ వీసీ నరసింగరావు మాట్లాడుతూ.. ర్యాగింగ్ అనేది విద్యార్థి జీవితాన్ని దెబ్బతీసే దుర్మార్గమైన అలవాటన్నారు. మన యూనివర్సిటీలో ప్రతీ విద్యార్థి సురక్షిత వాతావరణంలో చదువుకునే హక్కు ఉందన్నారు. ఆ హక్కుకు ఎవరైనా భంగం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. రెక్టార్ అప్పారావు మాట్లాడుతూ.. చదువుతో పాటు మంచి ప్రవర్తనను విద్యార్థులు అలవరుచుకోవాలని సూచించారు. రిజిస్ట్రార్ భూపతి నాయుడు మాట్లాడుతూ.. ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఇందుకోసం నిరంతరం సాధన చేయాలని కోరారు. అనంతరం ర్యాగింగ్‌కు పాల్పడమంటూ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఎస్పీ భక్తవత్సలం, సీడీసీ డీన్ చెంద్రాయుడు, కల్చరల్ కో-ఆర్డినేటర్ పత్తిపాటి వివేక్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విమానాశ్రయంలో హైఅలర్ట్



రేణిగుంట నవంబర్ 11 (ఆంధ్రజ్యోతి): తిరుపతి విమానాశ్రయానికి హైఅలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలో బాంబు పేలుడు ఘటనతో దేశంలోని ముఖ్యమైన విమానాశ్రయాలకు కేంద్ర ఇంటెలిజెన్స్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో విమానాశ్రయ సీఐఎస్ఎఫ్ సిబ్బందితో కలిసి గాజులమండ్యం పోలీసులు ప్రత్యేక మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విమానాశ్రయ భద్రతా సిబ్బంది, సీఐ మంజునాథ్ రెడ్డి, ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన జర్మనీ వాణిజ్య ప్రతినిధుల బృందం


పాంటర్‌కు స్వాతం పలుకుతున్న శ్రీనిరాజు, సన్నారెడ్డి

సత్యవేడు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): జర్మనీలోని సాక్సోని రాష్ట్రానికి చెందిన 18 మంది వాణిజ్య ప్రతినిధుల బృందం శ్రీసిటీని సందర్శించింది. ఆ రాష్ట్ర వాణిజ్య, కార్మిక, ఇంధన, వాతావరణ శాఖ మంత్రి డిర్క్ పాంటర్ నేతృత్వంలో పర్యటనకు విచ్చేసిన ప్రతినిధులకు శ్రీసిటీ ఛైర్మన్ శ్రీనిరాజు, ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీసిటీ ప్రపంచ స్థాయి పారిశ్రామిక మౌళిక వసతుల, విభిన్న రంగాల పరిశ్రమల ఎకో సిస్టం, అంతర్జాతీయ పెట్టుబడి దారులకు ఒనగూరే వ్యూహాత్మక వ్యాపార ప్రయోజనాలను డాక్టర్ సన్నారెడ్డి వివరించారు. 31 దేశాలకు చెందిన 240కు పైగా ప్రముఖ కంపెనీలకు నిలయమైన శ్రీసిటీలో జర్మనీకి చెందిన బెల్ ఫ్లేవర్స్ అండ్ ఫ్రాగ్రెన్సెస్, క్నాఫ్, కాంక్యో బర్డ్ పరిశ్రమలు సైతం ఉన్నాయని వారి దృష్టికి తీసుకొచ్చారు. అలాగే భారత ప్రభుత్వం అందిస్తున్న పన్ను మినహాయింపులు, సబ్సిడీలు, ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (పీఎల్ఐ), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పెట్టుబడి దారుల అనుకూల విధానాలు, వేగవంతమైన అనుమతుల వ్యవస్థ (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. శ్రీసిటీలో పెట్టుబడి అవకాశాలు, పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ అనుకూలతలపై ప్రతినిధి బృందం చర్చలు జరిపింది. ఈ సందర్భంగా శ్రీసిటీ ప్రణాళిక, మౌలిక సదుపాయాలు, పెట్టుబడి అనుకూల విధానాలను ప్రశంసించిన పాంటర్ భవిష్యత్తులో మరిన్ని జర్మన్ సంస్థలు ఇక్కడ నెలకొల్పడానికి ఆసక్తి చూపుతాయన్న విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం ప్రతినిధిబృందం స్థానిక బెల్ ఫ్లేవర్స్ అండ్ ఫ్రాగ్రెన్సెస్ పరిశ్రమను సందర్శించి, కార్యకలాపాలను పరిశీలించింది.

ట్రై మోటారు సైకిళ్లకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(కలెక్టరేట్), నవంబరు 11(ఆంధ్రజ్యోతి): జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు మూడుచక్రాల మోటారు వాహనాల మంజూరుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు విక్రమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మూడుచక్రాల మోటారు వాహనాలను నియోజకవర్గానికి ఒకటి చొప్పున మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 25వ తేదీలోపు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఈ నెల 25 నాటికి 18 సంవత్సరాలు పైబడి 45 లోపల ఉండాలని తెలిపారు. సదరం ధ్రువీకరణ ప్రకారం 70శాతం అంతకంటే ఎక్కువ ఉన్నవారు అర్హులన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలు దాటకూడదన్నారు. మోటారు వాహనచట్టం ప్రకారం చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సు ఉండాలన్నారు.


అధికారులకు అవగాహన కల్పిస్తున్న బయాలజిస్టు రమేష్

పులుల గణనపై అటవీ అధికారులకు శిక్షణ

మంగళం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): వచ్చే నెలలో పులుల గణన ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా తిరుపతిలోని బయోట్రిమ్‌లో తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిధిలోని 20మంది ఎఫ్ఆర్వోలు, ఇద్దరు బయాలజిస్టులు, సిబ్బదికి మంగళవారం శిక్షణ ఇచ్చారు. పులు గణన ఎలా చేపట్టాలి, ట్రాప్ కెమెరాల ఏర్పాటు లాంటి అంశాలపై బయాలజిస్ట్ రమేష్ అవగాహన కల్పించారు. కొంతకాలం క్రితం శేషాచల అటవీప్రాంతంలో ఉనికి గుర్తింపుతో శిక్షణ ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. శేషాచలాన్ని టైగర్‌కారిడార్‌గా ప్రకటించిన నేపథ్యంలో పెద్దపులులు సంచారం ఉందో లేదో త్వరలోనే స్పష్టంకానుంది. జిల్లా అటవీశాఖ అధికారి సాయిబాబా, బయోట్రిమ్ స్టేట్ సెల్వి కల్పరిస్టు బబిత, అటవీసిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి


కార్యక్రమంలో పాల్గొన్న డీఆర్వో నరసింహులు

తిరుపతి(కలెక్టరేట్), నవంబరు 11(ఆంధ్రజ్యోతి): స్వతంత్ర భారతదేశానికి తొలి విద్యాశాఖమంత్రిగా విశేష సేవలు అందించిన మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డీఆర్వోనరసింహులు మాట్లాడుతూ గాంధేయవాది మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. తొలి విద్యాశాఖ మంత్రిగా దేశానికి విశేష సేవలు అందించారన్నారు. బాలబాలికలకు సమాన విద్యావకాశాలు కల్పించాలని ఆయన పిలుపునిచ్చారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఈడీ హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు కేంద్రమంత్రి రాక

తిరుపతి(కలెక్టరేట్), నవంబరు 11(ఆంధ్రజ్యోతి): కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఒక రోజు పర్యటన నిమిత్తం బుధవారం జిల్లాకు విచ్చేస్తున్నారు. ఉదయం 11.20గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నేరుగా తిరుచానూరు బాలాజీ కల్యాణ మండపంలో జరిగే బీజేపీ మహిళా మోర్చా సమావేశానికి హాజరవుతారు. మధ్యాహ్నం 3గంటలకు రేణిగుంట రోడ్డులోని అంబేడ్కర్ గ్లోబల్ లా ఇన్‌స్టిట్యూట్‌లో ఆత్మనిర్భర్ భారత్ సెమినార్ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌తో కలిసి కేంద్రమంత్రి పాల్గొంటారు. రాత్రి 7గంటలకు తిరుచానూరు రాహుల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే ఓ వివాహానికి హాజరైన అనంతరం అక్కడి నుంచి తిరుపతి రైల్వేస్టేషన్‌కు చేరుకుని తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో వైజాగ్ బయలుదేరి వెళతారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో 46 మందికి జరిమానా

తిరుపతి (నేరవిభాగం), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): తిరుపతి నగరంలో మంగళవారం ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్‌పై తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మద్యం తాగి వాహనాలు నడిపిన 46 మందిపై, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న 26 మందిపై కేసులు నమోదు చేశారు. అనంతరం వీరిని అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి సంధ్యారాణి విచారించారు. మద్యం తాగి వాహనం నడిపిన 46 మందికి రూ.పది వేల చొప్పున, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన వారికి రూ.500 చొప్పున రూ.13 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. మద్యం తాగి వాహనాలు నడపడం ద్వారా మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలనూ ప్రమాదంలోకి నెట్టే చర్యలకు పాల్పడవద్దని ఎస్పీ సుబ్బరాయుడు సూచించారు.

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

ధైర్యవంతుడి కథ



సందీప్‌కిషన్ కథానాయకుడిగా విజయ్ తనయుడు జేసన్ సంజయ్ ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. లైకా ప్రొడక్షన్స్ బేనర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను ఖరారు చేసి ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. 'సిగ్మా' అనేది చిత్ర టైటిల్. 'స్వతంత్ర, ధైర్యవంతమైన వ్యక్తిత్వం గల ఓ వ్యక్తి కథే ఇది. నిధి అన్వేషణ నేపథ్యంలో సాగుతుంది. అద్భుతమైన టేకింగ్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ అనుభూతిని ఇస్తుంది' అని పేర్కొన్నారు. ఒక్క పాట మినహా చిత్రీకరణ పూర్తయినట్లు తెలిపారు. వేసవిలో చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ చిత్రానికి ఎడిటర్: ప్రవీణ్ కేఎల్, సినిమాటోగ్రాఫర్: కృష్ణన్ వసంత్, సంగీతం: థమన్.ఎస్.

అబ్బాయిలు క్లాప్స్ కొడుతున్నారు

అనూ ఇమ్మాన్యుయేల్



'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాలో నా పాత్ర కన్నా కథే నన్ను ఎక్కువగా ప్రభావితం చేసింది. ఈతరం అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించే మంచి చిత్రమిది. అందుకే హీరోయిన్ పాత్ర కాకపోయినా అంగీకరించాను. కొన్ని సన్నివేశాల్లో నా నటనకు అబ్బాయిలు క్లాప్స్ కొడుతుండడం సంతోషాన్నిస్తోంది' అని అనూ ఇమ్మాన్యుయేల్ అన్నారు. రష్మిక మందన్న లీడ్‌రోల్‌లో నటించిన చిత్రమిది. రాహుల్ రవీంద్రన్ దర్శకుడు. ఇటీవలే విడుదలై చక్కటి ఆదరణతో కొనసాగుతోంది. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన అనూ ఇమ్మాన్యుయేల్ మీడియాతో మాట్లాడారు. ఒక మంచి సినిమాలో భాగమవ్వాలనే ఈ చిత్రంలో నటించాను. ఈ సినిమాను మంచి హిట్‌గా నిలిపిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఇందులో దుర్గ అనే పాత్రలో నటించాను. నా వ్యక్తిత్వానికి పూర్తి భిన్నంగా ఉండే పాత్ర కావడంతో ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో అని కంగారు పడ్డాను. రాహుల్ నా పాత్రను ప్రత్యేక శ్రద్ధతో తీర్చిదిద్దారు. ఇకపై నటనకు ఆస్కారమున్న కథానాయికల పాత్రలే చేయాలనుకుంటున్నాను' అని ఆమె చెప్పారు.



కుమారి పాత్ర దక్కడం నా అదృష్టం

'కాంత' చిత్రంలో కుమారి పాత్ర చేయడం నా అదృష్టం. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన చిత్రం. రెగ్యులర్ హీరోయిన్ తరహాలో కాకుండా ఇందులో నటనా ప్రాధాన్యమైన పాత్ర దక్కింది' అని కథానాయిక భాగ్యశ్రీ బోర్సే అన్నారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన చిత్రమిది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్‌తో కలసి రానా నిర్మించారు. ఈ నెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా సినిమా విశేషాలను భాగ్యశ్రీ బోర్సేమీడియాతో పంచుకున్నారు.

● కెరీర్ ఆరంభంలోనే నాకు కుమారి లాంటి మంచి పాత్ర దొరికినందుకు ఆనందంగా ఉంది.'కాంత' చిత్రంలో నటిగా నాకు సవాల్ విసిరే పాత్రను పోషించాను. 1960ల నాటి నేపథ్యం కావడంతో నా పాత్ర కోసం చాలా సన్నద్ధమవ్వాల్సి వచ్చింది. చాలా కష్టమనిపించింది. శ్రీదేవి, సావిత్రి నటించిన పాత సినిమాలు చూశాను. వారి నటన స్ఫూర్తిగా కుమారి పాత్రను నాదైన శైలిలో ఆవిష్కరించేందుకు ప్రయత్నించాను.

● నేను ఇండస్ట్రీలోకి వచ్చాక తొలిసారి విన్న కథ ఇదే. అయితే చిత్రీకరణలో జాప్యం వల్ల నేను నటించిన ఇతర చిత్రాలు ముందు విడుదలయ్యాయి. దుల్కర్ సల్మాన్, రానాతో నటించడం మరింత ఆనందాన్నిచ్చింది. దర్శకుడు సెల్వ నా పాత్రను తీర్చిదిద్దిన విధానం అద్భుతం.

మా నాన్న బతికే ఉన్నాడు..

-ఈషా డియోల్



బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర మరణించారంటూ మంగళవారం వార్తలొచ్చాయి. వీటిని ఆయన కుమార్తె ఈషా డియోల్ ఖండించారు. ఆ వార్తలు అవాస్తవం అని తెలిపారు. తమ కుటుంబం చెప్పేవరకూ ఎలాంటి వదంతులు వ్యాప్తి చేయొద్దని కోరారు. ధర్మేంద్రకు ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చికిత్స జరుగుతోందని, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం బాగానే ఉందన్నారు. ఈ మేరకు ఓ పోస్ట్ పెట్టారు. 'మా నాన్న క్షేమంగానే ఉన్నారు. మేము ప్రస్తుతం ప్రైవసీని కోరుకుంటున్నాం. ఆయన కోలుకోవాలని కోరుకున్నవారందరికీ కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు.ఈ ఫేక్ వార్తలపై ధర్మేంద్ర సతీమణి హేమమాలిని స్పందించారు. 'చికిత్స పొందుతూ కోలుకుంటున్న వ్యక్తి గురించి ఇలాంటి వార్తలు రాయడం క్షమించరానిది. బాధ్యత గల మీడియా ఛానళ్లు ఇలాంటి తప్పుడు వార్తలని ఎలా ప్రచారం చేస్తాయి. ఇది అత్యంత అవమానకరమైన, నిర్లక్ష్యమైన చర్య' అని అసహనం వ్యక్తం చేశారు.



భారీ యాక్షన్ డ్రాప్‌లో

కొత్త తరహా కథాంశంతో తెరకెక్కిన క్రైమ్ థ్రిల్లర్ 'రాబందు'. జయశేఖర్ కల్లు దర్శకత్వంలో పులిజాల సురేశ్ నిర్మించారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ నేటి సమాజంలో చర్చనీయాంశంగా మారిన కొన్ని అంశాల ఆధారంగా రాసుకున్న కథతో ఈ చిత్రాన్ని భారీ యాక్షన్ డ్రాప్‌లో తెరకెక్కించాం' అని చెప్పారు. 'చిత్ర నిర్మాణంలో రాజీ పడకుండా భారీ వ్యయంతో నిర్మించాం' అని నిర్మాత చెప్పారు.

నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్



రోడ్ ట్రిప్ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం గోపీ గాళ్ల గోవా ట్రిప్'. రోహిత్, శశి దర్శకత్వం వహించారు. సాయికుమార్, సీతారామరాజు, రమణారెడ్డి నిర్మించారు. అజిత్ మోహన్, రాజు శివరాత్రి తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఈ నెల 14న విడుదలవుతోంది. మంగళవారం చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ'గతంలో మేము తెరకెక్కించిన లఘు చిత్రాలకు మంచి పేరు వచ్చింది. యువతకు చక్కని సందేశంతోపాటు నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించాలనే లక్ష్యంతో ఈ చిత్రం చేశాం. హాలీవుడ్ తరహా మేకింగ్‌తో ఎంతో కష్టపడి తెరకెక్కించాం' అని చెప్పారు.'కథలో ఊహించని మలుపులు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తాయి, కొన్నాళ్లపాటు ప్రేక్షకులను వెంటాడే సినిమా ఇది. అన్ని విభాగాలు ఎంతో శ్రమకోర్చి పనిచేసి మంచి అవుట్‌పుట్‌ను రాబట్టాయి' అని నిర్మాతలు చెప్పారు.

ఆస్పత్రిలో చేరిన బాలీవుడ్ విలన్



బాలీవుడ్ సీనియర్ నటుడు, విలన్ పాత్రల పోషణలో తనకంటూ ఓ ప్రత్యేకత ఏర్పరచుకున్న ప్రేమ్ చోప్రా(92) అనారోగ్య కారణాలతో సోమవారం ముంబైలోని లీలావతి ఆస్పత్రిలో చేరారు. వైరల్ ఇన్‌ఫెక్షన్, వయసు రీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల ప్రేమ్‌చోప్రా అస్వస్థతకు గురయ్యారనీ, త్వరలోనే ఆయన కోలుకుంటారనీ చికిత్స చేస్తున్న డాక్టర్లు చెప్పారు. 1960-70ల దశకంలో విలన్‌గా ఓ వెలుగు వెలిగారు ప్రేమ్‌చోప్రా. ఆరు పదుల తన నట జీవితంలో ఆయన 380 చిత్రాల్లో నటించారు. సంభాషణలు పలికే తీరు, ఎక్స్‌ప్రెషన్స్‌తో నటుడిగా తన ప్రత్యేకతను చాటుకున్న ప్రేమ్‌చోప్రా బాలీవుడ్‌లోని ప్రముఖ విలన్లలో ఒకరిగా వెలిగారు. 'ఓ కౌన్ థీ'(1954), 'ఉపాకర్(1967), దో రాస్తే (1969), 'కటీ పతంగ్(1970), బాబీ (1973), దో అంజానే (1976), త్రిశూల్ (1978), దోస్తానా (1980) తదితర చిత్రాల్లో ప్రేమ్‌చోప్రా అభినయం ఇప్పటికీ గుర్తుంటుంది.

నాలుగు తరాల కథ ఇది

- అక్కినేని నాగార్జున



'నాకు పూర్వ జన్మల నేపథ్యంలో తీసిన సినిమాలు చాలా ఇష్టం. అదే సబ్జెక్టుతో వచ్చిన నాన్నగారి 'మూగ మనసులు', నేను నటించిన 'జానకి రాముడు' సూపర్ హిట్ అయ్యాయి. 'గత వైభవం' కూడా నాలుగు తరాల కథ. ఈ సినిమా తీయడానికి ఎంత కష్టపడ్డారో ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. సన్నివేశాలు అద్భుతంగా ఉన్నాయి. సినిమా పెద్ద బ్లాక్‌బస్టర్ కావాలి' అని హీరో నాగార్జున ఆకాంక్షించారు. ఎస్ఎస్ దుష్యంత్, ఆషికా రంగనాథ్ ప్రధాన పాత్రధారులుగా సింపుల్ సుని దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'గత వైభవం'. సర్వేగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ బేనర్లపై దీపక్ తిమ్మప్ప, సుని నిర్మించారు. సినిమా ఈనెల 14న విడుదలవుతున్న సందర్భంగా చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నాగార్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో దుష్యంత్ మాట్లాడుతూ 'నాలుగు జన్మలకు సంబంధించిన చిత్రమిది. స్క్రీన్‌ప్లే చాలా కొత్తగా ఉంటుంది' అని తెలిపారు. చిత్రదర్శకుడు సింపుల్ సుని మాట్లాడుతూ 'ఇదొక డిఫరెంట్ జానర్ సినిమా. అన్ని వ్యాపారాంశాలు ఉన్న ప్రయోగాత్మక చిత్రం. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం మాకుంది' అని అన్నారు.

సంతాన ప్రాప్తిరస్తు విజయం ఖాయం



విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా సంజీవ్ రెడ్డి తెరకెక్కించిన చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు' మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్ బేనర్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మించారు. సినిమా ఈనెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించింది. దర్శకులు బాబీ, సందీప్ రాజ్,శైలేష్ కొలను, బీవీఎస్ రవి, నిర్మాత లగడపాటి శ్రీధర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ "సంతాన ప్రాప్తిరస్తు' ట్రైలర్ బాగుంది. ఇలాంటి సున్నిత కథాంశాన్ని అందరికీ నచ్చేలా చేసే ప్రయత్నం చేశారు. తప్పకుండా సినిమా మంచి విజయం సాధిస్తుంది' అని అన్నారు. సందీప్‌రాజ్ మాట్లాడుతూ 'నా తొలి సినిమాకు హీరోయిన్ చాందినీ. ఆమె ఒక సినిమా చేస్తుందంటే అందులో కంటెంట్ ఉంటుందనే పేరు తెచ్చుకున్నారు' అని అన్నారు. శైలేష్ కొలను మాట్లాడుతూ 'ఒక సున్నిత కథాంశంతో వినోదాన్ని కలిపి తీసిన చిత్రమిది. గతంలో ఇలాంటి సినిమాలు మంచి విజయం సాధించాయి. ఈ మూవీ కూడా పెద్ద హిట్ అవుతుంది' అని పేర్కొన్నారు. చిత్ర దర్శకుడు సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ 'సంతాన సమస్యలు ఉన్న వారు చికిత్స తీసుకోవచ్చు. కానీ అన్నీ బాగుండి లైఫ్ స్టయిల్ వల్ల సంతాన లేమితో బాధపడేవారి గురించి ఈ సినిమాలో చర్చించాం. మంచి ప్రేమ కథ, వినోదంతో పాటు గొప్ప సందేశమూ ఉంటుంది' అని వివరించారు. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 'ఈ చిత్రంతో ఒక మంచి ప్రయత్నం చేశాం. విడుదలకు ముందు చిన్న చిత్రం గురించి చెప్పేందుకు ఏమీ ఉండదు, రిలీజ్ అయ్యాక అది సాధించే విజయాలకు అడ్డు ఉండదు' అని అన్నారు.

ముక్కోణపు ప్రేమకథ



గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన ఎమోషనల్ డ్రామా రోలుగుంట సూరి'. అనిల్ కుమార్ పల్లా దర్శకుడు. నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన నీలప్ హీరో హీరోయిన్లుగా నటించారు. సౌమ్యా చాందిని నిర్మించారు. ఈనెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా మంగళవారం చిత్రబృందం నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్లో అనిల్ కుమార్ మాట్లాడుతూ 'గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన ముక్కోణపు ప్రేమకథా చిత్రమిది. మాస్ అంశాలతో పాటు కట్టిపడేసే భావోద్వేగాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి' అని అన్నారు. వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కిన చిత్రమిది అని సౌమ్యా చాందిని తెలిపారు. తెలుగులో అరుదైన, అద్భుతమైన సినిమాగా 'రోలుగుంట సూరి' మిగిలిపోవడం ఖాయం అని నాగార్జున పల్లా చెప్పారు.

రైతు పక్షపాతి సీఎం చంద్రబాబు



రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమీల

కోట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతు సంక్షేమం కోసం కోట్లాది రూపాయలతో అనేక పథకాలు అమలు చేస్తున్నారని వాకాడు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్రి ప్రమీల అన్నారు. కోట మండల పరిధిలోని చిట్టేడు, చెందోడు సహకార సంఘం, రైతు సేవా కేంద్రాల్లో మంగళవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ ప్రతి రైతుకూ అవసరమైన యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ఉపాధ్యక్షుడు కృష్ణపట్నం చంద్రశేఖర్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వాకా విజయభాస్కర్‌రెడ్డి, చిట్టేడు సహకార సంఘ చైర్మన్ చాపల శ్రీనివాసులు, చిట్టేడు ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, భూపతి, నాయకులు పుచ్చలపల్లి సుధాకర్‌రెడ్డి, బాలసుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ దారా సురేష్, ఏవో సుచేంద్రప్రసాద్, సాయికుమార్, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు ప్రగతి విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ కిషోర్

కోట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి విలువిద్య పోటీలకు కోటలోని ప్రగతి విద్యాసంస్థల విద్యార్థులు ఎంపికయ్యారు. అల్లూరు సీతారామరాజు జిల్లా పాడేరులో ఈనెల 7, 8, 9 తేదీల్లో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ విలువిద్య పోటీలు జరిగాయి. ప్రగతి విద్యానికేతన్‌లో 9వ తరగతి చదువుతున్న నిశ్వత అండర్14 విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి జాతీయ పోటీలకు ఎంపికైంది. ఈ విద్యార్థిని ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు వారణాసిలో జరిగే జాతీయస్థాయి విలువిద్య పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుంది. అదే విధంగా అండర్ 17 విభాగంలో ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థి చరణ్ క్యాంస పతకం సాధించి జాతీయస్థాయి విలువిద్య పోటీలకు అర్హత సాధించాడు. ఈ విద్యార్థి జనవరి 5 నుంచి 10వ తేదీ వరకు జార్ఖండ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహిస్తాడు. విద్యార్థులను మంగళవారం విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్ షీల్డులు, మెమెంటోలతో అభినందించారు.

రైస్ మిల్లుల్లో రెవెన్యూ అధికారుల తనిఖీలు

సూళ్లూరుపేట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పలు రైస్‌మిల్లుల్లో మంగళవారం రెవెన్యూ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆర్ఐ రాజగోపాల్, వీఆర్వోలు రైస్‌మిల్లుల్లో బియ్యాన్ని పరిశీలించారు. వ్యాపారులకు, దుకాణాలకు సరఫరా చేసే బియ్యం నాణ్యత, తూకంలో నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. బియ్యం నిల్వ, సరఫరా వివరాలతో కూడిన రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈఆర్వో ఉషా తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదుకు ప్రత్యేక క్యాంపులు

వాకాడు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆరేళ్ల లోపు పిల్లల కోసం ప్రత్యేక ఆధార్ నమోదు క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు ఇక్బాల్ సయ్యద్, ఎంపీడీవో సాయిప్రసాద్ చెప్పారు. మంగళవారం తూపిలిపాళెం గ్రామంలోని గిరిజనులతో వారు మాట్లాడారు. ఆధార్ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

డిజిటల్ బ్యాంకింగ్, సైబర్ నేరాలపై అవగాహన

బాలాయపల్లి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంగమాంబపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డిజిటల్ బ్యాంకింగ్, సైబర్ నేరాలపై మంగళవారం ప్రిన్సిపాల్ అరుణకుమారి అవగాహన కల్పించారు. ఫోన్‌లో వచ్చే అనవసర మెసేజ్‌లకు సమాధానం ఇవ్వవద్దని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది సోమశేఖర్, భాస్కర్, మునీంద్ర, విజయమ్మ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

సూళ్లూరుపేట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట పట్టణంలోని సూళ్లూరులో మంగళవారం నెల్లూరు నారాయణ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి వచ్చిన వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, కౌన్సిలర్ ఈదూరు చెంగమ్మ, మాజీ ఎంపీపీ పిట్ల సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు వెంకటస్వామి, అలీ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి న్యాయం చేయండి



జాతీయ రహదారిపై బైఠాయించిన బాధితులు, గ్రామస్తులు

నాయుడుపేట టౌన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట - శ్రీకాళహస్తి బైపాస్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అర్ధమాలవాసి శివ మృతి చెందిన సంఘటన విదితమే. మృతుడు కుటుంబానికి న్యాయం చేయాలంటూ మంగళవారం బాధిత కుటుంబసభ్యులు, గ్రామస్తులు నాయుడుపేట - పూతలపట్టు రోడ్డుపై బైఠాయించారు. సమాచారం తెలుసుకున్న అర్బన్ సీఐ బాబి, ఎస్ఐ ఆదిలక్ష్మి సంఘటనాస్థలికి చేరుకొని మృతుడి కుటుంబసభ్యులతో మాట్లాడి అక్కడ నుంచి పంపించేశారు.

7న అయ్యప్పస్వామి జ్యోతుల గ్రామోత్సవం

సూళ్లూరుపేట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలో ఏటా నిర్వహించే అయ్యప్పస్వామి జ్యోతుల గ్రామోత్సవం వచ్చే నెల 7న జరగనుంది. ఇందుకు సంబంధించి ఆహ్వాన ప్రతులను మంగళవారం షార్ బస్టాండులో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు లీలా మోహన్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, చంద్రమౌళి రెడ్డి, హరినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జీవోల సమస్యలను పరిష్కరించాలి

కోట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఎన్‌జీవోల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. కోటలోని మండల పరిషత్, తహసీల్దారు, వ్యవసాయశాఖ, ఐసీడీఎస్ కార్యాలయాల ఎదుట మంగళవారం ఎన్‌జీవో నాయకులు నిరసన తెలిపారు. అనంతరం ఆయా కార్యాలయాల్లో ఎన్‌జీవో సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో ఎన్‌జీవో అసోసియేషన్ వాకాడు తాలూకా అధ్యక్షుడు కృష్ణయ్య, జిల్లా చైర్మన్ సురేష్‌బాబు, కన్వీనర్ రఘు, ఫణికుమార్, శ్రీనివాసులు, గురుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విజయశ్రీకి సన్మానం

పెళ్లకూరు, నవంబరు, 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శిరసనంబేడులో ఎంఎస్ఎంఈ పార్క్ శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీకి టీడీపీ నాయకులు స్వాగతం పలికారు. కేఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వేలూరు కల్యాణ్‌రెడ్డి, సర్పంచు గుంటపూడి పెంచలయ్య తదితరులు ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.



ఎమ్మెల్యే నెలవల విజయశ్రీని సత్కరిస్తున్న వేలూరు కల్యాణ్‌రెడ్డి

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

ఆటో బోల్తా: డ్రైవర్‌కు గాయాలు

వాకాడు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... మండలంలోని పంబలి గ్రామానికి చెందిన వీరరాఘవరెడ్డి తన ఆటోలో కోట పట్టణానికి వెళ్తూ స్వర్ణముఖి బ్యారేజీ సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వీరరాఘవరెడ్డికి కుడికాలుకు తీవ్ర గాయాలవడంతో ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

మంత్రి నిమ్మలకు సన్మానం



మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే విజయశ్రీ, సుబ్రహ్మణ్యంను గజమాలతో సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

నాయుడుపేట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. నాయుడుపేట, మేనకూరు సెజ్, పెళ్లకూరు మండలాల్లో పలు పరిశ్రమల శంకుస్థాపనకు వచ్చిన మంత్రి ముందుగా నాయుడుపేట పట్టణంలోని టీడీపీ కార్యాలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే విజయశ్రీ మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు ఎమ్మెల్యే విజయశ్రీ, నియోజకవర్గ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యంను టీడీపీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్‌రెడ్డి, రఫీ, ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, వెంకటరమణారెడ్డి, సెల్వం, రాజేష్, సుధీర్, పగడాల శివప్రదీప్, నిత్యకృష్ణారెడ్డి, సంచి కృష్ణయ్య, సుబ్బారావు, నారాయణ, రవి, చెంగయ్య, భాస్కర్, శ్రీనివాసులు, చెంచయ్య, విజయకుమార్ నాయుడు, మైలారి రాజశేఖర్, చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్, సుధాకర్ పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు ఆజాద్

గూడూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): దేశ తొలి విద్యాశాఖ మంత్రి డాక్టర్ అబుల్ కలామ్ ఆజాద్ ఆదర్శనీయుడని పలువురు ప్రశంసించారు. మంగళవారం ఆజాద్ జయంతి సందర్భంగా స్థానిక ఆర్‌అండ్‌బీ కార్యాలయం సమీపంలోని ఆయన విగ్రహానికి సీపీఐ, కాంగ్రెస్, బీఎస్పీ, ప్రజాసంఘాలు, మైనారిటీ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో జమాలుల్లా, ప్రభాకర్, భాస్కర్‌గౌడ్, విజయ్‌కుమార్, ఫయాజ్, శశికుమార్, సునీల్, గౌసఖబాషా, ఇబ్రహీం, సిసింద్రీ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నాణ్యత పరిశీలన

గూడూరు అర్బన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలో 2023లో నిర్మించిన పలు రోడ్లను విజిలెన్స్ అధికారులు మంగళవారం పరిశీలించారు. రోడ్ల నిర్మాణాల నాణ్యతను పరిశీలించేందుకు పలుచోట్ల నమూనాలను సేకరించారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



పేదలకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న బాస్ సభ్యులు

గూడూరు అర్బన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక మధురెడ్డికాలనీ సమీపంలో మంగళవారం బాస్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధి కూరపాటి రవీంద్రబాబు, శోభారాణి, సుప్రియ, శాంతి, యశ్వంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారుకు అభినందన



తహసీల్దారు జయజయరావును సన్మానిస్తున్న అటవీశాఖ అధికారి శ్రీనివాసులు తదితరులు

కోట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ సమయంలో విస్తృతంగా సహాయక చర్యలు చేపట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రసంశాపత్రం అందుకున్న జయజయరావును మంగళవారం అటవీశాఖ అధికారులు సన్మానించారు. అటవీశాఖ అధికారి గాయం శ్రీనివాసులు ఆధ్వర్యంలో బీట్ ఆఫీసర్లు తహసీల్దారును పూలమాలలు, శాలువాలతో అభినందించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



సీఎం సహాయనిధి లబ్ధిదారులతో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, నవంబర్ 11(ఆంధ్రజ్యోతి): వెంకటగిరి నియోజకవర్గంలో 58మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.34,30,660 లక్షలు మంజూరయ్యాయి. ఆ చెక్కులను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు.

ఉద్యాన రాయితీలను సద్వినియోగం చేసుకోండి

వెంకటగిరి టౌన్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఉద్యాన పంటలకు అందజేస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ అధికారి ఆనంద్‌రెడ్డి కోరారు. ఇందుకు పండ్ల తోటల రైతులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

నేడు వైసీపీ ర్యాలీ

వెంకటగిరి టౌన్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించనున్నట్లు వైసీపీ పట్టణ కన్వీనర్ పులి ప్రసాద్ రెడ్డి మంగళవారం తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ నేతృత్వంలో నిర్వహించే ఈ ర్యాలీ బుధవారం ఉదయం 9గంటలకు ఎన్‌జేఆర్ భవన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు జరుగు తుందన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సప్లయ్ చానళ్లను పునరుద్ధరించకుంటే ఉద్యమిస్తాం

సాగరమాల రోడ్డు పనులను అడ్డుకుని రైతుల నిరసన



నెల్లూరుపల్లి కొత్తపాళెం వద్ద టిప్పర్లను అడ్డుకుని రైతుల నిరసన

కోట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): సాగరమాల రోడ్డు పనుల కారణంగా పూడిపోయిన సప్లయ్ చానళ్లను పునరుద్ధరించకుంటే ఉద్యమిస్తామని రైతులు హెచ్చరించారు. మంగళవారం కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాళెం వద్ద సాగరమాల రోడ్డు పనులకు గ్రావెల్ తరలిస్తున్న వాహనాలను నెల్లూరుపల్లి, కొత్తపాళెం, విశ్వనాథపురం అగ్రహారం గ్రామాల రైతులు అడ్డుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పెన్నక్కచెరువు నుంచి 16 సప్లయ్ చానళ్ల ద్వారా 9వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. సాగరమాల రోడ్డు పనులతో ఈ సప్లయ్ చానళ్లు పూడిపోయాయని, ఏడాది సెప్టెంబరు లోపు సప్లయ్ చానళ్లను పునరుద్ధరించి చెరువునీరు ఆయకట్టు భూములకు వెళ్లేలా చూస్తామని కాంట్రాక్టరు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే నవంబరు నెల సగం పూర్తయినా ఇప్పటి వరకు సప్లయ్ చానళ్లను పునరుద్ధరించకపోవడంతో చెరువునీటిని ఆయకట్టు భూములకు వాడుకోలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తక్షణమే స్పందించి సప్లయ్ చానళ్లను పునరుద్ధరించాలని, లేకుంటే ఉద్యమం చేపడతామని రైతులు స్పష్టం చేశారు.

ఢిల్లీలో దాడులు విచారకరం

గూడూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో బాంబుదాడులు విచారకరమని సీపీఐ నాయకులు అన్నారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీ దుర్ఘటనలో మృతి చెందిన వారి ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ దారుణానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో శశికుమార్, సునీల్, జమాలుల్లా, ఇలియాజ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్‌లేని పాఠశాలల బస్సులు

అధికారుల పరిశీలనలో బట్టబయలు



బస్సు డ్రైవర్‌తో మాట్లాడుతున్న రవాణాశాఖ అధికారులు

సూళ్లూరుపేట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలల యజమానులు విద్యార్థులను తీసుకెళ్లే బస్సుల ఫిట్‌నెస్ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు విద్యార్థుల భద్రతను గాలికొదిలేస్తున్నాయి. సాక్ష్యాత్తు రవాణాశాఖ అధికారి అనిల్ కుమార్, సీఐ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల బస్సుల ఫిట్‌నెస్ పరిశీలనలో ఈ విషయం బట్టబయలైంది. మంగళవారం సూళ్లూరుపేట జూనియర్ కళాశాల మైదానంలో సూళ్లూరుపేట, తడ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సుల ఫిట్‌నెస్‌ను విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో పరిశీలించారు. కాలం చెల్లిన బస్సులు, తెరచుకోని అత్యవసర ద్వారాలు, తుప్పుపట్టి పనిచేయని సేఫ్టీ పరికరాలను చూసి అధికారులు ముక్కున వేలేసుకున్నారు. విద్యార్థులను తీసుకెళ్లే బస్సుల ఫిట్‌నెస్ విషయంలో నిర్లక్ష్యం తగదని, డ్రైవర్లు కూడా నిబంధనలు పాటించాలని రవాణాశాఖాధికారి అనిల్ కుమార్ ఆదేశించారు.

స్వామిత్వపై అవగాహన

కోట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సిద్ధవరం సచివాలయంలో మంగళవారం స్వామిత్వపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో దిలీప్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ గ్రామకంఠ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న స్థలాలకు స్వామిత్వ ద్వారా హక్కులు కల్పించడం జరుగుతుందన్నారు. మండలంలోని 21పంచాయతీల్లో సర్వేను నిర్వహిస్తున్నామని చెప్పారు. సర్పంచ్ ఇంగిలాల సుజాత, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి స్వచ్ఛంద సంస్థ చేయూత



సత్యవేడు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రమాదంలో గాయపడి ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కుటుంబానికి స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సాయం చేసింది. మండలంలోని ఏఎంపురానికి చెందిన రమేష్ యాదవ్ భార్య విజయ ఇటీవల బైక్‌నుంచి జారిపడి తలకు తీవ్ర గాయం కాగా చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న ఏఎంపురానికి చెందిన పురుషోత్తం యాదవ్ రుద్ర ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. స్పందించిన ఫౌండేషన్ రూ.40 వేలను సర్పంచ్ శిరీషా చేతుల మీదుగా అందించింది. కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి, మునస్వామి యాదవ్, ఢిల్లీబాబు, భాస్కర్‌రెడ్డి, జీవరత్నం, గోవిందయ్య పాల్గొన్నారు.

ఎంశాండ్ టిప్పర్ల సీజ్



పిచ్చాటూరు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పర్మిట్ లేకుండా ఎంశాండ్‌ను తరలిస్తున్న మూడు టిప్పర్లను తిరుపతి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సీజ్ చేశారు. పిచ్చాటూరు నుంచి ఊత్తుకోట వైపు వెళుతున్న వాహనాలను తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేకుండా ఎంశాండ్ తరలిస్తున్న మూడు టిప్పర్లను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు.

గిరిజనులకు ఆధార్ సేవలు



బుచ్చినాయుడుకండ్రిగ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆధార్ సమస్య ఉన్నవారికి ఎంపీడీవో దగ్గరుండి పనుల చేయించాయి. తమకు ఆధార్ సేవలు సక్రమంగా అందడం లేదని మండలంలోని గిరిజనులు ఎంపీడీవో వెంకటరత్నమ్మకు సోమవారం ఫిర్యాదు చేసిన విషయం విదితమే. దీంతో మంగళవారం దగ్గరుండి ఆధార్ సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని సచివాలయంలో ఆధార్ సేవలకు ఇక నుంచి అంతరాయం లేకుండా చేసే విధంగా సిబ్బందిని హెచ్చరించామన్నారు. ఆధార్ సమస్యలు ఉన్న వారు ప్రతి రోజు చేయించుకోవాలని తెలిపారు.

పుత్తూరు వార్తలు

స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ పరిశీలన



బస్ ఫిట్‌నెస్‌ను పరిశీలిస్తున్న డీఎస్పీ, ఎంవీఐ

పుత్తూరు అర్బన్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రమాదాలు అత్యధికంగా మానవ తప్పిదాల కారణంగా జరుగుతున్నాయని డీఎస్పీ రవికుమార్, ఎంవీఐ చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని ఎంవీఐ కార్యాలయ ప్రాంగణంలో 40 బస్సుల ఫిట్‌నెస్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భావి భారత పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థుల భద్రత అందరిదీ అని అన్నారు. మెకానికల్, ఇతర లోపాలను విద్యాసంస్థల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. వాహన రూల్ 185జి పక్కాగా అమలు కావాలని సూచించారు. కనీసం ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన డ్రైవర్‌నే నియమించుకోవాలని ఆదేశించారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులతో కమిటీ ఏర్పాటు చేసి బస్సు పరిశీలన వంటి అంశాలు అనుసరించాల్సి ఉందన్నారు. సీఐ శేఖర్‌రెడ్డి, ఎస్ఐ ఓబయ్య పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించిన ఉద్యోగినికి అభినందనలు



పుత్తూరు అర్బన్, నవంబర్ 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి 7వ రెవెన్యూ క్రీడా పోటీల్లో పుత్తూరు తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగిని మాధవి ప్రతిభ కనబరిచింది. మంగళవారం తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ అశోక్‌రెడ్డి ఆమెను అభినందించారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

పుత్తూరు అర్బన్, నవంబర్ 11(ఆంధ్రజ్యోతి): విద్యతో దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా ఉన్న కాలంలోనే యూజీసీ, ఐఐటీలు రూపుదిద్దుకున్నాయని కొనియాడారు.

దేవదాయ శాఖ ఆదేశాల మేరకే చర్యలు

పుత్తూరు టౌన్, నవంబర్ 11(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసాన్ని పురస్కరించుకుని దేవదాయ శాఖ ఆదేశాల మేరకు ఆలయాల్లో రక్షణ చర్యలు చేపడుతున్నామని పుత్తూరు శివాలయం కమిటీ చైర్మన్ దిలీప్, ఈవో జయకృష్ణ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆలయంలో ఏర్పాటు చేసినా సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన దుర్ఘటన భక్తులు క్యూలైన్ల ద్వారానే దర్శనం చేసుకోవాలని సూచించారు. అలాగే సంప్రదాయ వస్త్రధారణ కలిగి ఉండాలని, పాత దీపాల స్థానంలో కొత్తవి వెలిగించాలన్నారు. పార్తిబన్, అమృతవల్లి, శ్రీధర్, చిలకమ్మ, మునికుమార్, వాణి నాయుడు, పూజితతదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు

వడమాలపేట, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో శేషగిరిరావు చెప్పారు. నెల్లూరు ఐటీడీ ఆధ్వర్యంలో బుధవారం నుంచి నెలరోజులపాటు ఉచితంగా ఆధార్ సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఆధార్‌లో మార్పులు, చేర్పులు, నూతన ఆధార్ కార్డులు వంటి సేవలు కార్యాలయ పనివేళల్లో అందుబాటులో ఉంటుందన్నారు. సరైన ఆధారాలతో మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టీడీపీ నాయకుడికి ఎమ్మెల్యే భాను నివాళి



వడమాలపేట, నవంబరు 11(ఆంధ్ర జ్యోతి): టీడీపీ నాయకుడు, మండల వ్యవసాయ సలహా కమిటీ మాజీ చైర్మన్ పి.సి.చంద్రశేఖర్ రాజు మృతదేహానికి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎ.ఎస్.బీ.ఆర్ పురానికి చెందిన చంద్రశేఖర్ రాజు గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న వెంటనే గ్రామానికి చేరుకుని కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే మండలంలోని తిరుమణ్యం రాజులకండ్రిగకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు నారాయణరాజు మృతదేహానికి నివాళులర్పించారు.

చినబాబుకు అభినందనలు



వడమాలపేట, నవంబరు 11(ఆంధ్ర జ్యోతి): ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ అభివృద్ధి బోర్డు డైరక్టర్‌గా నియమితులైన చినబాబు (మురళీమోహన్)ను టీడీపీ నాయకులు అభినందించారు. మంగళవారం తిరుపతిలోని ఆయన నివాసంలో చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి ధనంజయులు నాయుడు, నగరి నియోజవర్గ తెలుగుయువత నాయకులు మునిశేఖర్, తేజు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధి కోసం చినబాబు కృషి చేశారని, తగిన గుర్తింపు లభించిందని హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా యూనియన్ బ్యాంకు వార్షికోత్సవం

శ్రీకాళహస్తి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలో ఆ బ్యాంక్ 107వ వార్షికోత్సవాన్ని ఘనంగా వేడుకలను నిర్వహించారు. బ్రాంచ్ మేనేజరు శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ... శ్రీకాళహస్తిశాఖలో లావాదేవీలు రూ.460కోట్లకు చేరిందన్నారు. వార్షికోత్సవం సందర్భంగా ఇక శ్రీకాళహస్తీశ్వరాలయానికి రూ.95వేలు విరాళం ఇస్తున్నట్లు తెలిపారు. ఏర్పేడులోని యూనియన్ బ్యాంకులో 107 వ్యవస్థాపక వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్యాంకు మేనేజరు పండుబాబు, పరమేశ్వరి, క్రెడిట్ ఆఫీసర్ ప్రసాదరావు, అధికారులు పాల్గొన్నారు.

పుత్తేరిలో స్వామిత్వ గ్రామసభ

బుచ్చినాయుడుకండ్రిగ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పుత్తేరి గ్రామంలో స్వామిత్వ గ్రామసభ డిప్యూటీ ఎంపీడీవో రాజేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండు నెలలు నుంచి గ్రామంలో ఇళ్లు, ఖాళీ స్థలాలను కొలచి 9(2)నోటీసు ద్వారా యజమానులకు సమాచారం అందించామన్నారు. నోటీసులో అభ్యంతరాలుంటే రాత పూర్వకంగా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగర్జున, సర్పంచ్ రామూర్తి పాల్గొన్నారు.

అన్ని విధాలా ఆదుకుంటాం


నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

శ్రీకాళహస్తి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే సుధీర్ అన్నారు. పట్టణంలోని భాస్కరపేటలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న 181 చేనేత కుటుంబాలకు మంగళవారం నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం చేనేతలకు అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు. మొంథా తుఫాన్‌తో దెబ్బతిన్న ప్రతి కుటుంబాన్ని ఆదు కుంటామని తెలిపారు. టీడీపీ పట్టణాధ్యక్షుడు విజయ కుమార్, నాయకులు రంగినేని చెంచయ్యనాయుడు, కాసరం రమేష్, యాదగిరి, అమర్‌నాథ్ పాల్గొన్నారు.

నిర్వాసితులకు ఇంటి పట్టాల పంపిణీ


పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే తదితరులు

రేణిగుంట నవంబర్ 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సంత గేటు వద్ద నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జి నిర్వాసితులకు ఇంటి పట్టాలను ఎమ్మెల్యే సుధీర్ అందజేశారు. మంగళవారం మధ్యాహ్నం సీబీఐడీ కాలనీ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని 51 మంది నిర్వాసితులకు ఇంటి పట్టాలను అందజేశారు. అలాగే మండలంలోని ఆరుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ 14.96 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణ శివార్లలోని రాజీవ్‌నగర్‌లో త్వరలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. అలాగే జనవరి నుంచి రేణిగుంట మండలానికి చెందిన పేదలకు జగనన్న లే అవుట్లలో ఖాళీగా ఉన్న భూమిలో మూడు సెంట్లు లెక్కన పట్టాలు ఇచ్చేందుకు కృషి చేస్తా అని తెలిపారు. ఎంపీడీవో రవిచంద్ర, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ట్రాన్స్‌కో డీఈ రమేష్ బాబు, ఏఈ షణ్ముకోటి, ఏవో సునీల్ కుమార్ రెడ్డి, ఈవోపీఆర్డీ ప్రభురావు, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ విత్తనకాయలను సద్వినియోగం చేసుకోండి


విత్తనకాయలను పంపిణీ చేస్తున్న ఆదిమూలం

కేవీబీపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వర రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రాయచేడులోని రైతులకు వేరుశనగ విత్తనకాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ చైర్మన్ బత్తిరెడ్డి మాట్లాడుతూ... కేంద్రప్రభుత్వం ఆదేశాల మేరకు కేవీబీపురం మండలం విత్తనకాయలు పంపిణీ చేస్తున్నా మన్నారు. పండిన తరువాత రైతు తీసుకున్న విత్తనకాయలను తిరిగి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిమూలం, సర్పంచ్ బాలాజీ, మాజీ ఎంపీపీ మణి, డాక్టర్ గంగాధరం, ప్రాజెక్టు డైరెక్టర్ జగదీష్ చేతుల మీదుగా రైతులకు విత్తనకాయలు పంపిణీ చేశారు.

కలత్తూరు విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

- ఎస్వీయూ బస్సులో సామగ్రిని పంపిన ఎస్ఎఫ్ఐ


బస్సును ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ భూపతి నాయుడు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కలత్తూరు వరద బాధిత విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు పుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సామగ్రిని ఎస్వీయూకు చెందిన బస్సులో సిద్ధం చేయగా, మంగళవారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతి నాయుడు వర్సిటీ పరిపాలనా భవనం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలిచిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను ఆయన అభినందించారు. సేవా కార్యక్రమాలకు బస్సు కేటాయించినందుకు రిజిస్ట్రార్ భూపతి నాయుడుకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, రవి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్, వినోద్, పవిత్ర, రెడ్డి కుమార్, యూనివర్సిటీ నాయకులు నరసన్న, షేక్షావలి, తిరుమలేష్, శ్రీను నాయక్, తిప్పేస్వామి, అనిత పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ సదస్సును విజయవంతం చేయండి

బుచ్చినాయుడుకండ్రిగ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత సుభాష్ పాలేకర్ ఆధ్వర్యంలో జరిగే ప్రకృతి వ్యవసాయ సదస్సును విజయవంతం చేయాలని సహజ యోగా గురువు, ప్రకృతి వ్యవసాయకుడు సురేష్‌నాయుడు తెలిపారు. బీఎన్‌కండ్రిగ వ్యవసాయ సేవా కేంద్రం వద్ద సదస్సు పోస్టర్లను అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ నెల 15న మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని గీతా మందిరంలో ప్రకృతి వ్యవసాయంలో ఐదంచెల పద్ధతి, వాన నీటి పరిరక్షణ, భూగర్భ జలాల సద్వినియోగంపై అవగాహన కల్పిస్తారన్నారు. తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో వెంకటరత్నమ్మ, ఏపీఎం మునెయ్య, ఏఈవో రేవతి తదితరులు పాల్గొన్నారు.

రెండు లారీల ఢీ: కుక్కలదొడ్డి వద్ద స్తంభించిన ట్రాఫిక్



రేణిగుంట నవంబర్ 11 (ఆంధ్రజ్యోతి): రేణిగుంట, కడప మార్గంలోని కుక్కలదొడ్డి సమీపంలో మంగళవారం ఉదయం రెండు లారీలు ఢీకొనడంతో రాకపోకలు స్తంభించాయి. కుక్కల దొడ్డి మలుపు వద్ద సరుకుతో వెళ్తున్న రెండు టిప్పర్ లారీలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ పరిస్థితి తలెత్తింది. తెల్లవారుజామున ప్రమాదం జరగడంతో పెద్దగా వాహనాల రాకపోకలు లేకపోయినా ఉదయం 8 గంటలకు సుమారు 5 కిలోమీటర్ల ఇరువైపులా వాహనాలు స్తంభించాయి. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఓ టిప్పర్‌లోని సరుకును పక్కకు దింపి అనంతరం వాహనాన్ని పక్కకు జరిపి రాకపోకలను పునరుద్ధరించారు.

యూరియా కొరత లేదు

వరదయ్యపాళెం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలో యూరియా కొరత లేదని ఏవో గౌరి తెలిపారు. మండలంలో 7500 ఎకరాల్లో వరి సాగు చేస్తున్న రైతులందరికీ యూరియాను పంపిణీ చేస్తామన్నారు. కార్డు ద్వారా పంపిణీ చేస్తుండడంతో కొంత ఆలస్యం జరుగుతుండవచ్చు గాని యూరియా కొరతపై అపోహలు వద్దన్నారు.

ట్రాన్స్‌కో ఏఈపై సభ్యుల ఆగ్రహం

సాదాసీదాగా
మండల సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మప్రియ

వరదయ్యపాళెం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ ట్రాన్స్‌కో ఏఈ తీరుపై మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీపీ పద్మప్రియ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. సర్పంచులు దుద్దువేణు, చంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆరు నెలలుగా వినతులు ఇస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఉపాధి పథకంలో నిర్మించిన సిమెంటు రోడ్ల బిల్లులు వెంటనే మంజూరు చేయాలని సర్పంచులు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ పాలనాధికారి ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ ఆణిముత్యం నందకిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా ఎంపీపీ పదవి రాజీనామాపై నెలకొన్న ప్రతిష్టంభనతో ఇన్‌చార్జి ఎంపీపీ పద్మావతి అధ్యక్షత వహిస్తారా లేక కోర్టు స్టే విధించిన నేపథ్యంలో పద్మప్రియ అధ్యక్షత వహిస్తారా అనే విషయం సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మీ చిన్నపాండూరు వద్ద భూమిపూజ కార్యక్రమానికి హాజరుకావాల్సి ఉందన్న సాకుతో వెళ్లిపోయారు. చివరకు ఎంపీపీ పదవిపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో ఎంపీపీ పద్మప్రియ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వైసీపీ కన్వీనర్ దయాకర్‌రెడ్డి వర్గానికి చెందిన ఆరుగురు ఎంపీటీసీలు గైర్హాజరయ్యారు. పోలీసు బందోబస్తు నడుమ మండల మీట్‌ను నిర్వహించారు.

కోలుకుంటున్న కళత్తూరు




చీరల పంపిణీలో సీపీఎం నాయకులు అంగన్‌వాడీ కేంద్రం వద్ద బురద తొలగింపు పనులు - వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆదిమూలం

కేవీబీపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాయలచెరువు నీటి ఉధ్రుతికి నీట మునిగిన కళత్తూరు కోలుకుంటోంది. మంగళవారం అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలల్లోని బురదను ఎక్సకవేటర్‌తో తొలగించే పనులు ప్రారంభమయ్యాయి. ప్రాథమిక పాఠశాల రికార్డులు, పత్రాలను ఆరబెట్టారు. అంగన్‌వాడీ కొత్త పాఠశాలలో వైద్య శిబిరం కొనసాగుతోంది. అలాగే గ్రామంలో పారిశుధ్య పనులు జరిగాయి. ఇంకా కొన్ని రోజుల వరకు నీటిని ట్యాంకర్ల ద్వారా, వాటర్ బాటిళ్ల కూడా పంపిణీ చేస్తామని ఎంపీడీవో మాలతి చెప్పారు. కళత్తూరు దళితవాడలో సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.నాగరాజు ఆధ్వర్యంలో చీరలు, చిన్నపిల్లలకు డ్రెస్‌లు పంపిణీ చేశారు. దాసరి జనార్దన్, రాజేశ్వరి, జ్ఞానమ్మ, కవిత, సరళ, మునిశంకర, నాగరాజు పాల్గొన్నారు. ఇక ఎమ్మెల్యే ఆదిమూలం కళత్తూరులో పర్యటించారు. అధికారులను సహాయక చర్యలపై వివరాలు అడిగితెలుసుకున్నారు. ఇళ్లకు వెళ్లి బాధితులను పరామర్శించారు. వైద్య సేవలను పట్ల అశ్రద్ధ చేయవద్దని వైద్యాధికారి రామ్‌నాయక్‌కు సూచించారు. తహసీల్దారు రోశయ్య పాల్గొన్నారు. అలాగే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హరిజనవాడలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, పెన్నులు,పెన్సిళ్లను పంపిణీ చేశారు. భగవత్ రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు నాగరాజునాయుడు ప్రమాణస్వీకారం



ఏర్పేడు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండల టీడీపీ అధ్యక్షుడిగా పేరం నాగరాజు నాయుడు బుధ వారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. శ్రీకాళహస్తి టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే సుధీర్ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం జరుగుతుంది. నాగరాజు నాయుడుతో పాటు బూత్ ఇన్‌చార్జీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

చీరల పంపిణీ



శ్రీకాళహస్తి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): కేవీబీపురం మండలం కళత్తూరులో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన మాధురి గోల్డ్ నిర్వాహకులు చీరలు పంపిణీ చేశారు. సుమారు 250మందికి అందజేశారు.

నిత్యావసరాలు...

వరదయ్యపాళెం (ఆంధ్రజ్యోతి): పట్టణంలో మంగళవారం చేనేత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా రేషన్ దుకాణాల వద్ద నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. తహసీల్దార్ సుధీర్ రెడ్డి, బుర్రా కృష్ణమూర్తి, గుత్తి త్యాగరాజు, జయశంకర్‌రెడ్డి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ముమ్మరంగా డాగ్ స్క్వాడ్ తనిఖీలు




రేణిగుంట/ శ్రీకాళహస్తి, నవంబర్ 11 (ఆంధ్రజ్యోతి): రేణిగుంట రైల్వే స్టేషన్లో డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించాయి. ఢిల్లీ ఎర్రకోట వద్ద బాంబు పేలిన ఘటనతో అప్రమత్తమైన డాగ్ స్క్వాడ్ రైల్వే స్టేషన్ ఆవరణలోని పార్సిల్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. అలాగే రైల్వేస్టేషన్ లోపల బ్యాగులను తనిఖీ చేశారు. సీఐ జయచంద్ర, జీఆర్పీ, ఆర్పీఎఫ్ ఎస్ఐలు రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం అధికారులు డాగ్‌స్క్వాడ్ బృందంతో తనిఖీలు చేపట్టారు.

బాధితులకు టీడీపీ అండ


చీరల పంపిణీలో రామాంజులు నాయుడు తదితరులు

కేవీబీపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓళ్ళూరు రాయలచెరువు ఘటనలో సర్వం కోల్పోయిన పాతపాళెం హరిజనవాడ, అరుంధతివాడలో టీడీపీ మండల అధ్యక్షుడు రామాంజులు నాయుడు తన వంతు సాయంగా మంగళవారం ప్రతి కుటుంబానికి చీరలు పంపిణీ చేశారు. తిరుపతి పార్లమెంటు తెలుగురైతు అధ్యక్షుడు గోపీనాథ్‌రెడ్డి, పార్లమెంటు యువత అధికార ప్రతినిధి సురేష్‌రెడ్డి, జనసేన అధ్యక్షుడు థామస్, నాయకులు చంద్రయ్యనాయుడు, వెంకటేష్, నాగరాజు, చంద్రారెడ్డి, దొరవేలురెడ్డి, రవిబాబు, గోపి, రమేష్, శంకరయ్య, మణి తదితరులు పాల్గొన్నారు.

ప్రీస్కూల్ మెటీరియల్ వితరణ

కేవీబీపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి) కళత్తూరులో ముంపునకు గురైన రెండు అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం పీడీ వసంతబాయి తనిఖీ చేసి చిన్నారులకు ప్రీస్కూల్ మెటీరియల్, ప్లేట్లు, గ్లాసులు, పుస్తకాలు పంపిణీ చేశారు. సాధ్యమైనంత వరకు త్వరలోనే అన్ని వసతులు కల్పిస్తామన్నారు. సీడీపీవో సౌభాగ్యం, సూపర్‌వైజర్లు కల్పలత, రాజేశ్వరి, సిబ్బంది సరళ పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం తగదు

బుచ్చినాయుడుకండ్రిగ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం తగదని వైసీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త రాజేష్ అన్నారు. మండంలోని ఆర్ అనంతపురం, జీఎన్‌కండ్రిగల్లో మంగళవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ మండల కన్వీనర్ మణినాయుడు, జ్ఞానకుమార్, ప్రసాద్‌పాల్, అజయ్‌కుమార్‌రెడ్డి, జయచంద్రనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు పుట్టయ్య, సర్పంచ్ వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

కళత్తూరు బాధితులకు అండగా సత్యసాయి సేవాసమితి

శ్రీకాళహస్తి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): కేవీబీపురం మండలం ఓళ్లూరు రాయల చెరువు తెగడంతో కళత్తూరు హరిజనవాడ ముంపునకు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తికి చెందిన శ్రీసత్యసాయి సేవాసమితి సభ్యులు దుప్పట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. పాండురంగయ్య, యశ్వంత్, చెంగయ్య, రవి బాబు, దామోదరం, సునీల్, లలితమ్మ, ఉషాదేవి, సుబ్బమ్మ, చెంచులక్ష్మి పాల్గొన్నారు.

ముక్కంటిసేవలో ఎమ్మెల్యే నానాజీ



శ్రీకాళహస్తి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని మంగళవారం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ సాయి, అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేవారు. దర్శనానంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

పరవురామేశ్వరుడి సేవలో...

ఏర్పేడు, (ఆంధ్రజ్యోతి): గుడిమల్లం పరశురామేశ్వరస్వామిని మంగళవారం ఎమ్మెల్యే పంతం నానాజీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

IN THE COURT OF THE HON'BLE V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) TIRUPATI
I.A.No. 231 / 2023, OS.No.928 / 2023
1. Inuru Poojitha (Minor)
2. Inuru roopasri (Minor)
3. Inuru Virat (Minor)
Plaintiffs No,1 to 3 are (minors) rep, by next friend Natural guardian mother Inuru Sailaja ...Petitioners/Plaintiffs
V/s
Inuru Govindalah & 6 others ...Respondents/Defendants
I.A.NOTICES/SUIT SUMMONS TO THE RESPONDENT No.5/DEFENDANT No.5
R5/D5) Inuru Krishnamurthy, S/o. Late Mannaraiah Naidu, Residing at Karakambadi Village & Post. Renigunta Mandal, Tirupati District.
The plaintiffs No.1 to 3 are minors, their minor guardian/natural mother by name Inuru Sailaja have filed the suit for partition of the plaint schedule property on behalf of the plaintiffs No.1 to 3, whereas the above case is posted on 05-12-2025 for your appearance in the above case. Suit summons/ I.A. Notices to the Defendant No.5/Respondent No.5 before the Hon'ble court and you shall appear in the above case at 10.30 A.M on **05-12-2025**, as the said date and make your objections, if any, otherwise the matter will be decided as exparty.
Hearing Date: 05-12-2025
VELLORE G.GANESH
Advocate-Tirupati

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, POTUGARI DHARANI, C/o P VENKATESWARULU, R/o D.No.1-134, Sanappa Colony, Beside Saptagiri Grameena Bank, Avilala, Tirupati Rural, Tirupati dist., AP. my son name changed from HEMAL POTUGARI (my son old name) to POTUGARI HEMAL (my son new name)
AJT -1815

PASSPORT LOST
I, HEMANTH KUMAR NANDIPATI, S/o Madhavaiah Nandipati, R/at D.No.4-1-106, Patnool Street, Tirupati, Tirupati Dist, AP–517501, have lost my Indian Passport No. T5250355 was lost on 02-11-2025 near Sri Kodanda Ramalayam Temple, Tirupati. If found, Pls Contact above.
AJT -1814

అమ్మకమునకు కలదు
రంగంపేట శ్రీ విద్యానికేతన్ కళాశాల ఎదురుగా, దక్షిణం వైపు వున్న 66 అంకణాల భూమి అమ్మకానికి అందుబాటులో వుంది. ఇది తిరుపతి, మదనపల్లె ప్రధాన రహదారి నుండి 15 అడుగుల దూరంలో వుంది. సంప్ర. : 80086 85569
AJT -246170

CHANGE OF NAME
I, Ratakonda Pavanakumari (Old Name), W/o Ratakonda Murali Manohar Prasad, R/o D.No. 9-72 Amaravathi Nagar, Tirupati, Tirupati Dist, A.P.-517502, I Changed My Name to Ratakonda Pavana Prasad. Henceforth I will be known as RATAKONDA PAVANA PRASAD
AJT -1008

WANTED
శ్రీ రామదూత కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు అకౌంటెంట్స్ మరియు టెలికాలర్స్ (స్త్రీలు మాత్రమే) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: 93904 14081
AJT -1808

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

శుభస్వీకరణ



కీ॥శే॥ శ్రీమతి ఊటి సుబ్బమ్మ గారు

మూర్తీభవించిన మానవత్వం, కొలమానం లేని మహోన్నత వ్యక్తిత్వం, చెరగని చిరునవ్వు...
మీ అకాల మరణం మాకు తీరని దుఃఖాన్ని మిగిల్చింది,
మా ఇంటిదైవం శ్రీమతి ఊటి సుబ్బమ్మ గారు 02.11.2025వ తేది ఆదివారం స్వర్గస్తులైనారు.
తదుపరి కర్మక్రియలు 12.11.2025వ తేది బుధవారం ఉ॥ 10.00 గం॥లకు
స్వగ్రామం ఆమందూరు గ్రామం, ఏర్పేడు మండలం, తిరుపతి జిల్లా
నందు జరుగునని తెలియజేయడమైనది.
శోకతప్త హృదయాలతో ...

భర్త : ఊటి సుబ్బయ్య
మరియు కుటుంబ సభ్యులు

కుమారుడు : ఊటి చంద్రశేఖర్ యాదవ్
మాజీ ఎం.పి.టి.సి., ఆమందూరు
తెలుగుదేశం పార్టీ నాయకులు, ఏర్పేడు మండలం